# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

20.12.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 170 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789





## ఉద్యోగ నియామకాల్లో
# పారదర్శకత

- సమస్యలపై వేగంగా స్పందించి.. చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము

ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ ఈ సదస్సులో దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. 02



## పార్లమెంట్ నిరవధిక
# వాయిదా

చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు 04



## 41మంది మావోయిస్టుల
# సరెండర్



### వీరిలో కీలక నేత ఎర్రగొల్ల రవి

- తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మరొకరు..
- మరో 11 మంది పీఎల్‌జీఏ కమిటీ సభ్యులు
- తొమ్మిది మంది దండకారణ్య టీమ్ మెంబర్స్
- తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగుబాటు

**హైదరాబాద్, డిసెంబర్ 19:** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపో యారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం..

మిగతా 2 లో

## ప్రజావాణితో సమస్యలకు
# పరిష్కారం

- 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం
- రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2 లో



## ఫిల్మ్ మేకర్స్‌కి
# బెస్ట్ స్టేట్

- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

.. వివరాలు 3లో




## ఐటీ ఉద్యోగులకు
# గంజాయి సరఫరా

### రాయదుర్గలో భారీగా గంజాయి స్వాధీనం

నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

.. వివరాలు 4లో



## బెట్టింగ్ యాప్స్ కేసు
# ఈడీ దూకుడు

సోనూసూద్ సహా మాజీ క్రికెటర్లు యువరాజ్, ఊతప్పల ఆస్తుల అటాచ్

.. వివరాలు 3లో


## కొల్లాపూర్ సరిహద్దుల్లో
# పులి సంచారం

పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు



కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగంపల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. సమాచారం అందిన వెంటనే కొల్లాపూర్ అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. 02

## నిజామాబాద్‌లో
# దొంగనోట్ల కలకలం



- క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు
- సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం

02



## బంగ్లాలో హిందూ వ్యతిరేక
# ఆందోళనలు

- దైవదూషణ పేరుతో హిందే యువకుడి దారుణ హత్య
- సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్

04

## ఆ ఐదు గ్రామాలను
# తెలంగాణలో కలపండి

- చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- కేంద్రాన్ని కోరిక కవిత

03






## రాజీనామా చేయించి
# ఎన్నికలకు రండి

- ఎవరి సత్తా ఏంతో ప్రజలు నిర్ణయిస్తారు
- సీఎం రేవంర్‌రెడ్డికి కేటీఆర్ సవాల్

03

## ఫోన్ ట్యాపింగ్
# కేసు

ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు 02






# ఫోన్ ట్యాపింగ్ కేసు

## ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ ఆంబరి కిషోర్ జా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

# ఐటీ ఉద్యోగులకు గంజాయి సరఫరా

## రాయదుర్గలో భారీగా గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, డిసెంబర్ 19:** రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓఆఓం) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కస్ట్యూమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కొల్లాపూర్ సరిహద్దుల్లో పులి సంచారం

## పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు

## అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో చాటింపు

**కొల్లాపూర్, డిసెంబర్ 19:** కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగంపల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు డీఎఫ్‌వో, ఎఫ్‌డీవో, ఎఫ్ఆర్‌వో ఆదేశాల మేరకు కొల్లాపూర్ అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎంగంపల్లి తండా గ్రామ పరిసర ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పరిశీలనలు చేపట్టారు. ఈ పరిశీలన సమయంలో పొలాల్లో కనిపించిన పాదముద్రలు, ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించిన అనంతరం అవి పెద్దపులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు కాశన్న, ముజీబ్ ఘోరి నిర్ధారించారు. ఎంగంపల్లి తండాతో పాటు అటవీ సరిహద్దు గ్రామ సర్పంచ్ గోపి నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చాటింపు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లవద్దని, చిన్న పిల్లలను అటవీ ప్రాంతాల వైపు పంపవద్దని, గొర్లు, పశువులను కాపాడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా పంట పొలాల్లో ఉచ్చులు గాని, కరెంట్ గాని పెడితే అటవీ చట్టం 1972 ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి మక్దూం హుస్సేన్ స్పష్టం చేశారు.



# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత

- సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రతలోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అను భవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లా డుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనే క సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొం దించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.



# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

## క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు

## సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం

## పోలీసులకు ఫిర్యాదు.. దర్యాప్తు ప్రారంభం

**నిజామాబాద్, డిసెంబర్ 19:** బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను



ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబోమంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

- డీజీపీ శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



**హైదరాబాద్, డిసెంబర్ 19:** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్‌లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిక కవిత



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19:** పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి చేశారు. అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి 200 కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్‌బాల్ కోసం 10కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పీఆర్‌వోల వర్క్‌షాప్‌లో కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలు కోరుకున్న మార్పును కేవలం రెండేళ్లలోనే వారి కళ్ల ముందే నిలబెట్టామని, ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మేము అధికారం చేపట్టిన సమయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ పరిస్థితి నుంచి బయటపడి, అభివృద్ధి-సంక్షేమాలను వేగంగా అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి రంగాల్లో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయని అన్నారు. అయితే ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియాను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన జిల్లా ప్రజా సంబంధాల అధికారులను నియమించాలని, ఇతర విభాగాల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులను వెనక్కి పంపించాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఐఅండ్ పీఆర్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబు, ఐ అండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, సీఎం సీపీఆర్వో జీ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ



- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 19:** దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్-2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అని అన్నారు. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. ఔత్సాహిక దర్శక నిర్మాతలకు సూచించారు. కాగా, ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంక, నిర్వాహకులు ఉమా మహేశ్వరరావు, ఇతర ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ పాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్, తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. సుమారు 10 దేశాల నుంచి 700కుపైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా.. వాటిలో ఉత్తమ చిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేసి ప్రదర్శించనున్నారు.



# ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి

## ఎవరి సత్తా ఎంతో, ఎవరి శాతం ఎంతో ప్రజలే నిర్ణయిస్తారు

## సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్

**సిరిసిల్ల, డిసెంబర్ 19:** రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల వేదికగా సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. ఆ మాటలు నిజమైతే బీఆర్‌ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. అప్పుడు ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో స్పష్టంగా తేలిపోతుందని అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందన్న సీఎం వ్యాఖ్యలు నిజమైతే ఉపఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో ఎన్నికలకు వస్తే ఎవరి సత్తా ఎంతో, ఎవరి శాతం ఎంతో ప్రజలే తీర్పు చెబుతారని వ్యాఖ్యానించారు. ఐదు నిమిషాల్లో మాట మార్చడంలో సీఎం సిద్ధహస్తుడని కేటీఆర్ విమర్శించారు. పదవుల కోసం వేలాడుతున్న ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి చూసి జాలిగా ఉందన్నారు. బయట కాంగ్రెస్‌లో చేరామని చెప్పి, స్పీకర్ ముందు అబద్ధాలు చెబుతున్నారని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒకప్పుడు మంత్రులు, స్పీకర్లుగా పనిచేసిన వారు చిన్న పదవుల కోసం దిగజారారని మండిపడ్డారు. స్పష్టమైన ఆధారాలు ఉన్నా స్పీకర్ కూడా అబద్ధాలు చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇందుకు ముఖ్యమంత్రే బాధ్యుడని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్ పూర్తిగా ఆగమైందని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. రైతులను, మహిళలను మోసం చేసినందుకే కాంగ్రెస్‌కు ప్రజల నుంచి గుణపాఠం దక్కిందన్నారు. కాంగ్రెస్ దౌర్జన్యాలను ఎదిరించి సిరిసిల్లలో 80 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండా ఎగిరిందని తెలిపారు. పల్లెల అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వమే శరణ్యమని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

## సోనూసూద్ సహా మాజీ క్రికెటర్లు యువరాజ్, ఊతప్పల ఆస్తుల అటాచ్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, బాలీవుడ్ నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆ జాబితాలో నటి ఊర్వశీ రౌతేలా తల్లితో పాటు టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ వీరిని ఇప్పటికే విచారించగా.. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.7.93 కోట్లని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు అన్ని విషయాలు తెలిసే వివిధ సంస్థల ప్రమోషన్ కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల స్థిరాస్తిని, సురేశ్‌కు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్‌లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్ వేదికగా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ కోసం సెలబ్రెటీలు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల బెట్టింగ్ యాప్స్ కోసం ప్రమోషన్ చేసిన వారిపై ఈడీ కొరడాఝులిపిస్తుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, మనీ లాండరింగ్ నిరోధక చట్టం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అధికారులు దూకుడు పెంచారు. పీఎంఎల్ ఏ కేసులో ప్రముఖుల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటికే నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ, తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప, టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, నటి ఊర్వశి రౌతేలా తల్లి ఆస్తులు సైతం అటాచ్ చేశారు.

# వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు

## గడువు ముగియడంతో ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.



## సంపాదకీయం

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు!

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగకుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్యపైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమి చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

- దైవదూషణ పేరుతో హిందూ యువకుడి దారుణ హత్య
- సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్



**ఢాకా, డిసెంబరు 19:** బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రాథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

## చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. శుక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లీమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి-జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

### లోక్‌సభ ఆమోదం తెలిపిన కీలక బిల్లులు..

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

- అణు ఇంధన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించేందుకు ఉద్దేశించిన శాంతి బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా(శాంతి) బిల్లును మూజువాణి ఓటుతో రాజ్యసభ ఆమోదించింది.
- బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచే బీమా సవరణ బిల్లు (సబ్ కా బీమా సబ్ కా రక్ష)ను ప్రతిపక్షాల నిరసనల మధ్యే లోక్‌సభ ఆమోదించింది.
- మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(రెండవ సవరణ)బిల్లు 2025కి లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2025.
- నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025.
- సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు 2025.
- ఉన్నత విద్యా కమిషన్ బిల్లు 2025.
- జన్ విశ్వాస్(నిబంధనల సవర) బిల్లు,
- దివాళా, దివాళా కోడ్ (సవరణ) బిల్లు.
- పారదర్శకంగా భూసేకరణ కోసం జాతీయ రహదారుల(సవరణ) బిల్లు.

కంపెనీల చట్టం సవరించడానికి కార్పొరేట్ చట్టలు (సవరణ) బిల్లులకు లోక్ సభ ఆమోదం తెలిపింది.

# ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు

## సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు ● హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.





# శబరిమల బంగారం మాయం కేసు

## ఈడీ దర్యాప్తునకు కేసు అప్పగింత

**తిరువనంతపురం, డిసెంబరు 19:** శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టయిన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# చర్మంపై ఆయా భాగాల్లో దురద ఉందా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!



మన శరీరంలోని అతి పెద్ద అవయవాలల్లో చర్మం ఒకటి. అంతర్గత అవయవాలతో పాటు బాహ్య శరీరాన్ని కాపాడడంలో చర్మం ముఖ్యపాత్ర పోషిస్తుంది. శరీరంలోని ఇతర అవయవాల గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో అలాగే చర్మ ఆరోగ్యం గురించి కూడా అంతే జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. కానీ మనలో చాలా మంది దురద సమస్యతో బాధపడుతుంటారు. చంకలు, పిరుదులు, తొడల వంటి శరీర భాగాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. దురద వల్ల కలిగే బాధ అంతా కాదు. వ్యాయామం ఎక్కువగా చేయడం, బిగుతైన దుస్తులను ధరించడం, తడిగా ఉన్న దుస్తులను ధరించడం, అధికబరువు వంటి కారణాల వల్ల దురద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. దురద కారణంగా చర్మం పొడిబారడంతోపాటు చర్మ సౌందర్యం కూడా తగ్గుతుంది. చర్మంపై వచ్చే దురదను మనం కొన్ని ఇంటి చిట్కాలను ఉపయోగించి సహజ సిద్దంగా తగ్గించుకోవచ్చు.

**వంటసోడా, కలబంద..**


ఒక గిన్నెలో 3 టేబుల్ స్పూన్ల వంటసోడాను తీసుకుని అందులో కొద్దిగా నీటిని వేసి మెత్తని పేస్ట్ లాగా చేసుకోవాలి. ఈ పేస్ట్ ను దురద ఉన్న చోట రాసి సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల దురద తగ్గుతుంది. వంటసోడాలో ఉండే ఆల్కలీన్ లక్షణాలు దురదను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే కలబంద ఆకుల నుండి గుజ్జును తీసి జెల్ లాగా చేసుకోవాలి. దీనిని దురద ఉన్న చోట రాయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. కలబంద గుజ్జు అందుబాటులో లేనివారు మార్కెట్ లో లభించే కలబంద జెల్ ను కూడా ఉపయోగించుకోవచ్చు. అదేవిధంగా మార్కెట్ లో మనకు అనేక రకాల పెట్రోలియం జెల్లీలు అందుబాటులో ఉన్నాయి. దురదను తగ్గించడంలో ఇవి కూడా మనకు సహాయపడతాయి. స్నానం చేసిన తరువాత దురద ఉన్న చోట పెట్రోలియం జెల్లీని రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కూడా దురద తగ్గుతుంది.

**నెయ్యి, కొబ్బరినూనె..**

దురదను తగ్గించడంలో నెయ్యి కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. దురద ఉన్న చోట చర్మంపై రోజుకు రెండు సార్లు నెయ్యిని రాయాలి. ఇలా చేయడం వల్ల దురదతో పాటు మంట, ఎరుపుదనం కూడా తగ్గుతాయి. అలాగే దురదను తగ్గించడంలో కొబ్బరి నూనె ప్రభావవంతంగా పని చేస్తుంది. కొబ్బరి నూనెను రాయడం వల్ల దురద తగ్గడంతోపాటు చర్మం సున్నితంగా తయారవుతుంది.

**కలేండాలా క్రీమ్..**

ఈ క్రీమ్ ను బంతిపువ్వుల నుండి తయారు చేస్తారు. దీనిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు అధికంగా ఉంటాయి. దురద ఉన్న చోట చర్మంపై ఈ క్రీమ్ ను రాసుకోవడం వల్ల దురద నుండి చక్కని ఉపశమనం కలుగుతుంది.



# రోజూ ఉదయం పూట 10 నిమిషాల పాటు యోగా చేస్తే అద్భుతమైన లాభాలు

శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించుకోవడానికి మనం అనేక రకాల వ్యాయామాలు చేస్తూ ఉంటాము. ఇలాంటి వ్యాయామాలల్లో యోగా కూడా ఒకటి. యోగాను ఎవరైనా కూడా చాలా సులభంగా చేయవచ్చు. చిన్న వయసు నుండే పిల్లలకు యోగా చేయడం నేర్పించడం వల్ల వారి ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. రోజూ యోగా చేయడం వల్ల మనకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ విషయాలను యోగా నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**రీసెట్ బటన్‌లాగా..**

ఉదయం చేసే ఈ యోగా మనకు ఒక రీసెట్ బటన్ లాగా పనిచేస్తుంది. రోజంతా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. పది నిమిషాల పాటు యోగా, శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల శరీరం స్థిరంగా ఉంటుంది. మనసు తేలికగా ఉంటుంది. సరళమైన శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీంతో శరీర శక్తి స్థాయిలు పెరుగుతాయి. అలాగే రాత్రంతా నిద్రపోవడం వల్ల కండరాలు బిగుతుగా తయారవుతాయి. శరీరం నొప్పులుగా అనిపిస్తుంది. అలాంటి వారు ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శరీర నొప్పులు తగ్గుతాయి. రోజూ యోగా చేయడం, సులభమైన ఆసనాలు వేయడం వల్ల మానసికంగా ఉత్సాహంగా తయారవుతారు. సులభంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు. మెదడు పదునుగా తయారవుతుంది.

**ఒత్తిడి హార్మోన్లు..**

అంతేకాకుండా ఉదయం పూట ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ శరీరంలో ఎక్కువగా ఉంటుంది. రోజూ ఉదయం యోగా చేయడం వల్ల ఈ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరం, మనసు ప్రశాంతంగా ఉంటాయి. రోజూ యోగా చేయడం, శరీరాన్ని వంచడం వంటి కొన్ని ఆసనాలు వేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజంతా అసౌకర్యం లేకుండా ఉంటుంది.

**వెన్నెముక ఆరోగ్యానికి..**

ఉదయం పూట యోగా చేయడం వల్ల వెన్నెముక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కూర్చోవడం, నడవడం వంటివి మరింత సహజంగా అనిపిస్తాయి. అలాగే ప్లాంట్ లేదా బోట్ వంటి భంగిమలు చేయడం వల్ల నడుము కింద భాగం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజూ యోగా చేయడం వల్ల భాగోద్వేగాలు అదుపులో ఉంటాయి. 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల త్వరగా స్పందించే గుణం తగ్గుతుంది. దీంతో కోపం, ఆందోళన వంటివి తగ్గి ప్రశాంతంగా ఆలోచించే గుణం పెరుగుతుంది. ఈ విధంగా యోగా మన శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని యోగా నిపుణులు చెబుతున్నారు.

# కేవలం గోధుమలనే కాదు..

## ఈ ధాన్యాలతోనూ రొట్టెలను చేసి తింటే మంచిది..!



మనం ఆహారంలో భాగంగా తీసుకునే వాటిలో చపాతీలు కూడా ఒకటి. వీటిని మనం గోధుమపిండితో తయారు చేస్తూ ఉంటాం. అధిక బరువుతో బాధపడే వారు, షుగర్ వ్యాధితో బాధపడే వారు వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. గోధుమలతో చేసే చపాతీలు రుచిగా ఉన్నప్పటికీ వీటిని తీసుకోవడం వల్ల అంత వేగంగా బరువు తగ్గకపోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. గోధుమలకు బదులుగా ఇప్పుడు చెప్పే ధాన్యాలతో రొట్టెలను చేసుకుని తినడం వల్ల మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని సూచిస్తున్నారు. గోధుమలకు బదులుగా తీసుకోదగిన ఇతర ధాన్యాల గురించి వారు వివరిస్తున్నారు.

**జొన్నలు, సజ్జలు..**

గోధుమలకు బదులుగా జొన్నలతో చేసిన రొట్టెలను తినడం వల్ల వేగంగా బరువు తగ్గవచ్చు. జొన్నలలో గ్లూటెన్ ఉండదు. అంతేకాకుండా ఫైబర్, ఐరన్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటితో రొట్టెలను చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. పొట్ట నిండిన భావన కలుగుతుంది. ఎక్కువగా ఆకలి అవకుండా ఉంటుంది. జొన్నలను రోజువారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉండే సజ్జలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. సజ్జలతో రొట్టెలను చేసి తీసుకోవడం వల్ల ఆకలి త్వరగా తీరుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

**రాగులు, రాజ్ గిర గింజలు..**

క్యాల్షియం ఎక్కువగా ఉండే రాగులను కూడా మనం గోధుమలకు ప్రత్యామ్నాయంగా తీసుకోవచ్చు. రాగులను తీసుకోవడం వల్ల ఆకలి నియంత్రణంలో ఉంటుంది. బరువు సులభంగా తగ్గవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అంతేకాకుండా రాజ్ గిర ధాన్యాన్ని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని అమరాంత్, తోటకూర గింజలు అని కూడా అంటారు. వీటిలో ఉండే ప్రోటీన్, అమైనో ఆమ్లాలు కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఈ ధాన్యంతో రోటీలు చేసి తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణం అవడంతోపాటు శరీరంలో అదనంగా పేరుకుపోయిన కొవ్వు కూడా త్వరగా కరుగుతుంది. అదేవిధంగా గోధుమలకు బదులుగా బార్లీతో కూడా రొట్టెలను తయారు చేసి తీసుకోవచ్చు. బార్లీతో చేసిన రొట్టెలను తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. షుగర్ వ్యాధి అదుపులో ఉంటుంది. నడుము చుట్టూ ఉండే కొవ్వు త్వరగా కరుగుతుంది.

**కినోవా..**

ఇక కినోవా ధాన్యాన్ని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్లు ఎక్కువగా కార్బోహైడ్రేట్ లు తక్కువగా ఉంటాయి. ఈ ధాన్యాన్ని తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. వేగంగా బరువును తగ్గించే కుట్టు ధాన్యాన్ని కూడా గోధుమలకు బదులుగా తీసుకోవచ్చు. ఇవి గ్లూటెన్ రహిత ధాన్యం. వీటిని తీసుకోవడం వల్ల జీవక్రియ స్థాయిలు పెరుగుతాయి. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. చివరగా మొక్కజొన్నలతో చేసిన రొట్టెలను కూడా గోధుమలకు ప్రత్యామ్నాయంగా తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలా తరచూ గోధుమలనే కాకుండా వాటికి బదులుగా పైన చెప్పిన తెలిపిన ధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల బరువు తగ్గడంతోపాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది.

# కళ్ళ కింద నల్లటి వలయాలను ఇలా వదిలించుకోండి


కళ్ళ కింద నల్లటి వలయాలు కొన్నిసార్లు నిరంతర సమస్య కావచ్చు. తరచుగా నిద్ర లేకపోవడం వల్ల సంభవిస్తాయి. ఈ నల్లటి వలయాలు మిమ్మల్ని అలసిపోయినట్లు లేదా మీ వయస్సు కంటే పెద్దవారిగా కనిపించేలా చేస్తాయి. అయితే, ఇంటి నివారణాల సహాయంతో ఈ నల్లటి వలయాలను తగ్గించుకోవచ్చు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..

**నల్లటి వలయాలకు ప్రధాన కారణాలు**

నిద్ర లేకపోవడం
జ్వరంతో సహా అలెర్జీలు
హైపర్పిగ్మెంటేషన్ (శరీరం ఎక్కువ మెలనిన్ ఉత్పత్తి చేసినప్పుడు)
కళ్ళ చుట్టూ కొవ్వు కణజాలం తగ్గడం, సన్నబడటం
ఎక్కువసేపు ఎండలో ఉండటం
ధూమపానం
థైరాయిడ్ సమస్యలు
తగినంత నీరు తాగకపోవడం

**విశ్రాంతి తీసుకోండి:**

ఆహారంలో మార్పులతో పాటు, మీరు ప్రతిరోజూ కనీసం మూడు లీటర్ల నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. అదేవిధంగా, రాత్రి 7 గంటలలోపు రాత్రి భోజనం ముగించడానికి ప్రయత్నించండి. వీటన్నిటితో పాటు, మీరు ఎనిమిది గంటల విశ్రాంతి తీసుకునేలా చూసుకోండి.



**ఏం తీసుకోవాలి?**

చాలా మంది పని ఒత్తిడిని ఎదుర్కొంటారు. సరైన పోషకాహారాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ఇది కళ్ళ కింద నల్లటి వలయాలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఉన్నవారు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తినాలి. ఎందుకంటే విటమిన్ సి కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. నల్లటి మచ్చలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మీ రోజువారీ ఆహారంలో నిమ్మ, ఆమ్లా, క్యాప్సికమ్, కివి, బెర్రీలు, జామ ఉండేలా చూసుకోవాలి. అలాగే, ఆకుకూరలతోపాటు విటమిన్ ఇ ఉన్న బాదం, అవకాడో, చిక్‌పీస్, వేరుశెనగ, దుంపలు వంటివి తీసుకోండి.

# వాటర్ గ్రిడ్‌కు 'అమరజీవి జలధార' పేరు

- తెలుగువారి దాహార్తి తీర్చే బృహత్తర పథకం
- నిడదవోలులో పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కళ్యాణ్
- ఉభయ గోదావరి జిల్లాల్లో రూ. 3,050 కోట్లతో పనులు




**అమరావతి, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**

తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష బూని, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు 'అమరజీవి' పొట్టి శ్రీరాములు పేరును ప్రతి ఒక్కరూ నిత్యం తలచుకునేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జె.జె.ఎం. వాటర్ గ్రిడ్' పథకానికి 'అమరజీవి జలధార' అని నామకరణం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో 'అమరజీవి జలధార' పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమాజం కోసం, భాష కోసం, తెలుగువారి కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పవన్ కళ్యాణ్ కొనియాడారు. అన్నపానీయాలు మాని, 56 రోజుల పాటు మండుతున్న కడుపుతో, ఎండిపోయిన డొక్కకు బంకమట్టి రాసుకుని పోరాడిన ఆ మహనీయుడి త్యాగానికి సరైన నివాళిగా.. ప్రజల దాహార్తిని తీర్చే ఈ పథకానికి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ బృహత్తర పథకంలో భాగంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన పనులకు శనివారం ఉదయం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి గ్రామంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ రెండు జిల్లాల పరిధిలో దాదాపు 23 నియోజకవర్గాలకు చెందిన 68 లక్షల మంది ప్రజలకు ఈ పథకం ద్వారా తాగునీరు అందనుంది. వచ్చే 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 1.21 కోట్ల మంది దాహార్తి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులను డిజైన్ చేశారు. మొత్తం 5 ఉమ్మడి జిల్లాల (ప్రకాశం, చిత్తూరు, పల్నాడు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి) పరిధిలో రూ. 7,910 కోట్ల భారీ వ్యయంతో ఐదు ప్రాజెక్టులను ప్రభుత్వం చేపడుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రకాశం జిల్లా మార్కాపురంలో పనులకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు గోదావరి జిల్లాల్లో రూ. 3,050 కోట్ల విలువైన పనులను (పశ్చిమ గోదావరికి రూ. 1400 కోట్లు, తూర్పు గోదావరికి రూ. 1650 కోట్లు) ప్రారంభించనున్నారు. తద్వారా కాకినాడ, ఏలూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

# జగనన్నకు మహిళల నీరాజనం

**బూడిద గుమ్మడికాయలతో దిష్టి తీసి ముందస్తు బర్త్ డే వేడుకలు**



**మంగళగిరి, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**

వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు జిల్లా మంగళగిరిలో మహిళా విభాగం ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. డిసెంబర్ 21న జగన్ పుట్టినరోజు కాగా, రెండు రోజుల ముందుగానే శుక్రవారం నాడు మంగళగిరి బైపాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మహిళా నేతలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. జగన్ మోహన్ రెడ్డి ఫోటోలకు మహిళలు స్వయంగా చేతితో హారతులు ఇచ్చారు. ఆయనకు ఎటువంటి కీడు జరగకూడదని ఆకాంక్షిస్తూ బూడిద గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి నేతృత్వం వహించిన మంగళగిరి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు చిలువూరు ఫిలోమిన మాట్లాడుతూ.. "జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి. బడుగు, బలహీన వర్గాలకు ఆయన ఎప్పుడూ ఆశాజ్యోతిలా ఉంటారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం," అని అన్నారు. జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి మాట్లాడుతూ.. జగన్ వల్లే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీ భూక్య షాలిని మాట్లాడుతూ.. పేదలను ఉన్నత స్థాయిలో ఉంచాలని తపించే మంచి మనసున్న వ్యక్తి జగన్ అని, మళ్లీ జగనన్న రాజ్యం రావాలని కోరుకున్నారు. వేడుకల్లో జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, తాడేపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ, తాడేపల్లి మండల అధ్యక్షురాలు నాగస్రవంతి, మంగళగిరి మండల వర్క్ ప్రెసిడెంట్ రాణి ప్రియ, ఐటి విభాగ అధ్యక్షురాలు తమ్మిశెట్టి గౌతమి, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు సంసోనమ్మ, మంగళగిరి పట్టణ కమిటీ కార్యదర్శి తుమ్మ పద్మ, సభ్యులు మిట్ట నిర్మల, ఉపాధ్యాయులు దొడ్డ అనిత తదితర మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు అనకాపల్లిలో చంద్రబాబు పర్యటన

**'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

**అమరావతి, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అనకాపల్లి జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ప్రతిష్టాత్మకమైన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు విద్యార్థులు, మత్స్యకారులు, పార్టీ శ్రేణులతో వేర్వేరుగా సమావేశం కానున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి నేరుగా అనకాపల్లి జిల్లాకు చేరుకుంటారు. 11:30 గంటలకు కశింకోట మండలం తల్లపాలెంలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. బంగారాయ్యపేట గ్రామానికి వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన 'సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్'ను పరిశీలిస్తారు. అక్కడే 'స్వర్ణాంధ్ర ఉ స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు. తల్లపాలెంలో జరిగే 'ప్రజావేదిక' బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఉగ్గినపాలెం గ్రామంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అంతర్గత సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం స్థానిక మత్స్యకారులతో భేటీ అయి వారి సమస్యలపై చర్చిస్తారు. అనకాపల్లి పట్టణంలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. రాత్రికి పర్యటన ముగించుకుని తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# యూత్ లో 'యువ-2025' జోష్

- కేఎల్ లో ఆకట్టుకున్న జానపద నృత్యాలు, గీతాలాపన
- నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యతపై నిపుణుల దిశానిర్దేశం
- నేడు విజేతలకు బహుమతుల ప్రదానం: కమిషనర్ ఎస్. భరణి



**విజయవాడ, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**

విజయవాడ సమీపంలోని వడ్డేశ్వరంలో ఉన్న కే ఎల్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు 'యువ-2025' రెండో రోజు అత్యంత ఉత్సాహంగా, కోలాహలంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుత పోటీ ప్రపంచానికి దీటుగా యువతలో దాగి ఉన్న



నైపుణ్యాలను వెలికితీయడం, వారిని భవిష్యత్ దిశగా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం క్యాంపస్ అంతా యువత కేరింతలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు నిర్వహించిన సాంస్కృతిక పోటీలు కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన కళాకారులు జానపద నృత్యాలు, జానపద గీతాలాపన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే చిత్రలేఖన పోటీల్లో యువత తమ సృజనాత్మకతకు పదును పెడుతూ అద్భుతమైన చిత్రాలను గీశారు. కేవలం వినోదమే కాకుండా విజ్ఞానమే ప్రధాన అజెండాగా పలు కార్యక్రమాలు జరిగాయి. యువతను వివిధ అంశాలకు అనుగుణంగా గ్రూపులుగా విభజించి, ఆయా రంగాల్లో నిష్ణాతులైన మార్గదర్శకులతో ప్రత్యేక సెషన్లను నిర్వహించారు. భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? తమ ఆలోచనలను వాస్తవ రూపంలోకి ఎలా తీసుకురావాలి? అనే అంశాలపై వక్తలు యువతకు క్షుణ్ణంగా దిశానిర్దేశం చేశారు. సమకాలీన సమాజంలో యువత పోషించాల్సిన పాత్ర, సామాజిక అంశాలపై వారి అభిప్రాయాలు, బాధ్యతలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా యువజన సర్వీసుల శాఖ కమిషనర్ శ్రీమతి ఎస్. భరణి మాట్లాడుతూ.. 'యువ సంకల్ప్-2025'లో భాగంగా పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. మూడు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు శనివారం (మూడో రోజు) బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

# భారత ఎన్నికల కమిషనర్ శ్రీశైలంలో ఘన స్వాగతం

**మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన జ్ఞానేశ్ కుమార్**



**శ్రీశైలం, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో శుక్రవారం భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పర్యటించారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా ఆయన క్షేత్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా యంత్రాంగం మరియు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహానికి చేరుకున్న జ్ఞానేశ్ కుమార్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు వారి ధర్మపత్ని శ్రీమతి అనురాధ కుమార్ కూడా పాల్గొన్నారు. వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఏజెన్సీ వాసులకు గుడ్ న్యూస్

**నేడు 10 నూతన అంబులెన్స్‌ల ప్రారంభం**

**రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి సౌజన్యంతో అందజేత**

**అత్యవసర సేవల కోసం అరకు ఎంపీ తనూజ రాణి వెల్లడి**

**పాడేరు, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మరో 10 నూతన అంబులెన్స్ లు అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి. విజయసాయి రెడ్డి సౌజన్యంతో సమకూరిన ఈ వాహనాలను రేపు (శనివారం, డిసెంబర్ 20న) పాడేరులో లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని అరకు ఎంపీ గుమ్మ తనూజ రాణి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ.. కొండల నడుమ ఉండే మారుమూల గ్రామాల నుంచి రోగులను, గర్భిణులను అత్యవసర సమయాల్లో సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్‌ల ఏర్పాటు జరిగిందన్నారు.

# 14 మందికి కారుణ్య నియామకాలు

**వారసులకు ఉద్యోగ పత్రాలు అందజేత**



**మచిలీపట్నం, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**

వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ, సర్వీసులో ఉండగానే మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 14 మంది మృతుల వారసులకు కారుణ్య నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందజేశారు. శుక్రవారం మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో గల తన ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు ఈ ఉద్యోగాల ద్వారా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ గజగజ

**ఆంధ్రా ఊటీలో వణికిస్తున్న చలి పులి**

**డుంబ్రిగుడలో అత్యల్పంగా 3.8 డిగ్రీల నమోదు**

**దట్టమైన పొగమంచుతో వాహనదారుల ఇక్కట్లు**

**అరకు/విశాఖ, డిసెంబర్ 19 (నేటి సాక్షి):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయింది. ముఖ్యంగా 'ఆంధ్రా ఊటీ'గా పేరుగాంచిన అరకులోయ, మన్యం ప్రాంతాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో ఏజెన్సీ వాసులు గజగజ వణికిపోతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. డుంబ్రిగుడ లో అత్యల్పంగా 3.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. జి. మాడుగుల: 4.1 డిగ్రీలు, హుకుంపేట: 6.2 డిగ్రీలు, ముంచంగిపుట్టు, పాడేరు: 6.9 డిగ్రీలు, పెదబయలు: 7.1 డిగ్రీలు, చింతపల్లి: 7.5 డిగ్రీలు నమోదైంది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఏజెన్సీ ప్రాంతమంతా దట్టమైన పొగమంచు అలుముకుంది. ఉదయం 9 గంటలైనా మంచు వీడకపోవడంతో రోడ్లపై వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పర్యాటకులు ఈ చలిని ఆస్వాదిస్తున్నప్పటికీ, స్థానికులు మాత్రం చలి తీవ్రత తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు.

TGTEL/25/A1737 | NETI SAKSHI

# కీలక పోరు కోసం టీమిండియాలో మార్పులు

## తుది జట్టులోకి సంజూ శాంసన్



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న ఐదో టీ20 సమరంలో టాస్ ముగిసింది. ఈ నిర?యాత్మక పోరులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించాలని పట్టుదలగా ఉంది. ఎందుకంటే ఇప్పటివరకు దక్షిణాఫ్రికాపై సొంత గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ కూడా గెలవలేదు. ఈరోజు గెలిస్తే ఆ లోటు తీరిపోతుంది. ఈ కీలక పోరు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు ప్రధాన మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్‌కు దూరమైన స్పీడ్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజూ శాంసన్ తుది జట్టులోకి వచ్చాడు. అలాగే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కు చోటు దక్కింది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా కాలి బొటనవేలికి గాయం కావడంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తన పేసర్ అన్రిచ్ నోకియాను పక్కన పెట్టి, స్పిన్నర్ జార్జ్ లిండేను బరిలోకి దింపింది. ఈ మ్యాచ్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మపైనే ఉన్నాయి. విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఒక భారీ రికార్డును బద్దలు కొట్టేందుకు అతను కేవలం 47 పరుగుల దూరంలో ఉన్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్ (ఏడాది)లో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ (2016లో 1614 పరుగులు) రికార్డును అభిషేక్ అధిగమించే అవకాశం ఉంది. అదే సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ టీమిండియాను కాస్త కలవరపెడుతోంది. ఈ ఏడాది ఆడిన 18 ఇన్నింగ్స్‌ల్లో సూర్య ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడంతో, ఈరోజు భారీ ఇన్నింగ్స్ ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. దక్షిణాఫ్రికా జట్టుకు కూడా ఈ మ్యాచ్ చావోరేవో లాంటిది. సిరీస్ కోల్పోకుండా ఉండాలంటే వారు ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. 2023 జనవరి నుంచి ఆడిన 13 ద్వైపాక్షిక సిరీస్‌ల్లో దక్షిణాఫ్రికా కేవలం ఒక్కటి మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు చూస్తుంటే ఆ జట్టు ఎంతటి ఒత్తిడిలో ఉందో అర్థమవుతోంది. అయితే, అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి భారీ స్కోరు నమోదయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళ మంచు కురిసే ఛాన్స్ ఉన్నందున, ఛేజింగ్ చేసే జట్టుకు ప్రయోజనం ఉంటుందని భావించి దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. మరి భారత బ్యాటర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

**ఇరు జట్ల స్క్వాడ్స్ ఇవే**

టీమిండియా : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్

దక్షిణాఫ్రికా స్క్వాడ్ : క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్రం (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జెన్సన్, కార్బిన్ బాష్, లుంగీ ఎన్గిడి, ఓట్నీల్ బార్ట్‌మాన్




## యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

### బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ.2.5 కోట్లు, ఉతప్ప రూ.8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్?లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రహొర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో 1xBet అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1x తో ఎండార్స్‌మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్‌ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది.కాగా, 2011 వన్డే వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.



## అడిలైడ్ గడ్డపై ట్రావిస్ హెడ్ విశ్వరూపం

ఓవల్ మైదానాన్ని తన సొంత ఇల్లుగా మార్చుకున్న ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ మరోసారి వీరవిహారం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ మూడో టెస్టులో హెడ్ అదిరిపోయే సెంచరీతో చెలరేగిపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా ఆడుతూనే, ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేసి తన టెస్ట్ కెరీర్‌లో 11వ సెంచరీని నమోదు చేశాడు. ఈ సెంచరీతో అతను ఆస్ట్రేలియా దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల సరసన నిలిచి చరిత్ర సృష్టించాడు.ట్రావిస్ హెడ్ కేవలం 146 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. ఇందులో 8 ఫోర్లు, 2 సిక్సర్లు ఉండటం విశేషం. ఈ యాషెస్ సిరీస్‌లో ఇది అతనికి రెండో సెంచరీ. అంతకుముందు జరిగిన మొదటి టెస్టులో కూడా హెడ్ సెంచరీతో మెరిశాడు. అడిలైడ్ గడ్డపై హెడ్ బ్యాటింగ్ చేస్తుంటే ఒక లీడర్ లాగా కనిపిస్తున్నాడని, ఇంగ్లాండ్ బౌలర్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతని బ్యాటింగ్ పవర్ చూస్తుంటే ఇంగ్లాండ్‌కు ఈ టెస్టులో ఓటమి దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఈ సెంచరీ వెనుక ఒక చిన్న డ్రామా కూడా నడిచింది. హెడ్ 99 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ స్లిప్‌లో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేశాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన అదుతేమైన బంతికి హెడ్ దొరికిపోయినా, క్యాచ్ డ్రాప్ అవ్వడంతో బతికిపోయాడు. ఆ తర్వాతి బంతికే సింగిల్ తీసి తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఒక్క క్యాచ్ డ్రాప్ ఇంగ్లాండ్ జట్టు కొంపముంచింది. ఆ లైఫ్ ఇచ్చిన తర్వాత హెడ్ మరింత ఆత్మవిశ్వాసంతో ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సెంచరీతో ట్రావిస్ హెడ్ ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అడిలైడ్ మైదానంలో ఇది అతనికి వరుసగా నాలుగో టెస్ట్ సెంచరీ. గతంలో ఇలా ఒకే మైదానంలో వం-ూసగా నాలుగు సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మాన్, మైకేల్ క్లార్క్, స్టీవ్ స్మిత్ వంటి దిగ్గజాల పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు 2022 నుంచి 2025 మధ్య కాలంలో అడిలైడ్‌లో ఆడిన ప్రతి టెస్టులోనూ సెంచరీ బాది హెడ్ వారి క్లబ్‌లో చేరిపోయాడు. అడిలైడ్ అంటే హెడ్ అడ్డా అని ఈ రికార్డుతో మరోసారి నిరూపితమైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ట్రావిస్ హెడ్ 196 బంతుల్లో 142 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా భారీ ఆధిక్యంలో ఉంది. నాలుగో రోజు ఉదయం హెడ్ తన వ్యక్తిగత స్కోరును డబుల్ సెంచరీగా మారుస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫామ్ గనుక ఇలాగే కొనసాగితే యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేయడం పెద్ద కష్టమేమీ కాదు.

## ఇషాన్ కిషన్ సిక్సర్లతో వీర విహారం!

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సీజన్‌లో జార్ఖండ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార్ఖండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జార్ఖండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. జార్ఖండ్‌కు ఇదే తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ నిరీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 262 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ భారీ శతకానికి తోడుగా కుమార్ కుశాగ్ర(38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81) హాఫ్ సెంచరీతో రాణించాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, సుమిత్ కుమార్, సుమంత్ జాఖర్ తలో వికెట్ తీసారు. అనంతరం హర్యానా 18.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. యశ్వర్ధన్ దలాల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. నిశాంత్ సింధు(31), సమంత్ జఖర్(38) రాణించినా ఫలితం లేకపోయింది. జార?ండ్ బౌలర్లలో సుశాంత్ మిశ్రా, బాల్ క ృష మూడేసి వికెట్లు తీయగా.. వికాస్ సింగ్, అంకుల్ రాయల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.ఈ మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. సెంచరీ అనంతరం తగ్గేదేలే అంటూ అతను చేసుకున్న సంబరాలు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాటేరమ్మ చిన్నకొడుకు చెలరేగడాని, కావ్య పాపను పట్టులేమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సరిగ్గా టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందే ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగడం చర్చనీయాంశమైంది. భారత టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ తడబడుతుండటంతో ఇషాన్ కిషన్‌కు సెలెక్టర్లు అవకాశం ఇస్తారా? అనే చర్చ తెరపైకి వచ్చింది. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచిన ఇషాన్ కిషన్.. ఆ తర్వాత పేలవ ఫామ్‌తో భారత జట్టుకు దూరమయ్యాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 22 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకొని మూడు ఫార్మాట్‌లు ఆడిన ఇషాన్ కిషన్.. ఆ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు.మానసిక స్థితి సరిగా లేదని జట్టు నుంచి తప్పుకోవడం అతని కెరీర్‌పై ప్రభావం చూపించింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేయడంతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. సెంచరీతో మొదలుపెట్టిన ఇషాన్.. ఆ జోరును కొనసాగించలేక పోయాడు.దేశవాళీ క్రికెట్‌లో తిరిగి ఫామ్ అందుకున్న ఇషాన్.. రంజీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీల సాయంతో 517 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనను సెలెక్టర్లు పరిగణలోకి తీసుకుంటే అతను న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి.






## ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

### తుదిపోరులో తలపడనున్న భారత్, పాకిస్థాన్


అండర్ 19 ఆసియా కప్ 2025 వన్డే టోర్నీలో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంకతో శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించగా. భారత కుర్రాళ్లు ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్లకు 138 పరుగులు చేసింది. కెప్టెన్ విమత్ దిన్సారా(29 బంతుల్లో 4 ఫోర్లతో 32), చమికా హీనాటిగలా(38 బంతుల్లో 3 ఫోర్లతో 42) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో హెనిల్ పటేల్, కాన్షిక్ చౌహాన్ రెండేసి వికెట్లు తీయగా.. కిషన్ సింగ్, దీపేష్ దేవంద్రన్, ఖిలాన్ పటేల్ తలో వికెట్ తీసారు. అనంతరం భారత అండర్ 19 టీమ్ 18 ఓవర్లలో 2 వికెట్లకు 139 పరుగులు చేసి మరో 12 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(7)తో పాటు వైభవ్ సూర్యవంశీ(9) విఫలమైనా.. ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో రసిత్ నిమ్సారా (2/31) ఒక్కడే రెండు వికెట్లు తీసాడు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 27 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 121 పరుగులకు ఆలౌటైంది. అనంతరం పాకిస్థాన్ 16.3 ఓవర్లలోనే 2 వికెట్లకు 122 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి.



# సనాతన ధర్మం కాపాడుకోవడం అందరి బాధ్యత

## కాశీ విశ్వేరుడిని దర్శించుకున్న బాలయ్య, బోయపాటి

వారణాసిలోని కాశీ విశ్వనాథ స్వామిని  అఖండ-2 బృందం దర్శించుకుంది. నటుడు నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి కలసి కాశీని సందర్శించారు. అఖండ 2' చిత్రానికి వస్తున్న అపూర్వ స్పందన నేపథ్యంలో చిత్రయూనిట్‌తో కలిసి బాలయ్య ఆధ్యాత్మిక నగరమైన కాశీకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి తరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 'అఖండ 2' సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, ఆ పాత్ర తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని బాలకృష్ణ వెల్లడించారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను నిర్మాతలు, దర్శకుడు కలిసి కలసి సినిమా గురించి వివరించారని బాలయ్య పేర్కొన్నారు. సినిమా సందేశం, సనాతన ధర్మంపై ఉన్న అంశాలు ఆయనను ఆకట్టుకున్నాయని చెప్పారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' భారీ అంచనాల మధ్య డిసెంబర్ 12న థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజునుంచే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలకృష్ణ అఘోరగా కనిపించిన లుక్, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఫస్ట్ వీక్‌లోనే గట్టి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి నిర్మించారు. ఎస్.ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సంయుక్త మీనన్, హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. 'అఖండ 2' విజయం నేపథ్యంలో కాశీలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఈ సినిమా తన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని బాలకృష్ణ తెలిపారు.  ఇది కేవలం తెలుగు సినిమా కాదని, భారతీయులందరి చిత్రమని పేర్కొన్నారు. మంచి సినిమా కోసం చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో సక్సెస్ ఈవెంట్ నిర్వహించిన టీమ్ ఇప్పుడు ఉత్తరాదిలో సినిమాని ప్రమోట్ చేస్తోంది.



# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

# బాహుబలి లాంటి సినిమా కావాలట



రకుల్ ప్రీత్ సింగ్.. ఈ పేరు మొన్నటి వరకు టాలీవుడ్ లో బాగా ట్రెండ్ అయ్యింది. స్టార్ హీరోలందరితో ఆడిపాడి, వరుస హిట్లతో దూసుకుపోయింది. కానీ ఈ మధ్య కాలంలో మన తెలుగు స్క్రీన్ మీద రకుల్ కనిపించడం చాలా అరుదుగా మారింది. బాలీవుడ్ లో బిజీగా ఉన్నా, ఇక్కడ మాత్రం ఆమె ఫ్యాన్స్ కు ఒక వెలితిగానే ఉంది. సరైన సక్సెస్ లేక, గట్టి ఆఫర్స్ రాక రకుల్ కెరీర్ గ్రాఫ్ ఇక్కడ కొంచెం డల్ అయ్యిందనే చెప్పాలి. రీసెంట్ గా ఒక ఈవెంట్ లో పాల్గొన్న రకుల్ కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. మీ డ్రీమ్ రోల్ ఏంటి అని అడిగితే, ఆమె టక్కున చెప్పిన సమాధానం ఇప్పుడు వైరల్ అవుతోంది. తనకు తెలుగులో "బాహుబలి" లాంటి భారీ సినిమా పడాలని, అలాంటి ఎపిక్ సినిమాలో నటించడమే తన డ్రీమ్ రోల్ అని మనసులో మాట బయటపెట్టింది. ఆ మాట చెప్పేటప్పుడు ఆమె కళ్ళలో ఆ ఆశ స్పష్టంగా కనిపించింది.

బాహుబలి సినిమా ఇండియన్ సినిమా స్థాయిని పెంచడమే కాదు, అందులో నటించిన వారికి లైఫ్ టైమ్ గుర్తింపు తెచ్చిపెట్టింది. అనుష్క, తమన్నా లాంటి హీరోయిన్స్ కు ఆ సినిమా ఒక బెంచ్ మార్క్ గా నిలిచిపోయింది. రకుల్ కూడా సరిగ్గా అలాంటి ఛాన్స్ కోసమే ఎదురుచూస్తోంది. రొటీన్ గ్లామర్ పాత్రలు, లవ్ స్టోరీలు కాకుండా, తనలోని నటిని పూర్తిగా బయటకు తీసే, చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమా చేయాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ప్రస్తుతం రకుల్ లైనప్ చూస్తే ఎక్కువగా హిందీ సినిమాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే 'దే దే ప్యార్ దే 2', 'మేరే హస్బెండ్ కీ బీవీ' వంటి బాలీవుడ్ ప్రాజెక్ట్స్ లో నటించింది. సౌత్ లో శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ తో 'భారతీయుడు 2' లో దిశా అనే పాత్రలో కనిపించినా, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు ఆమె ఆశలన్నీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న 'భారతీయుడు 3' పైనే ఉన్నాయి. కానీ అ సినిమా ఎప్పుడు వస్తుందో సరైన క్లారిటీ లేదు.

# ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం

## డెకాయిట్‌పై అడవి వేష్ కామెంట్



ఆలస్యమైనా  ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో  సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.  ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది.  నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ  14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉ ఒడటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని  అన్నారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
20 డిసెంబర్ 2025


# ఆలయాల్లో ఘనంగా కుంకుమ పూజలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** పొలాసలోని108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయం, శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం బహుళ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో సుహాసినిలు లలితా సహస్రణామ పారాయణం, మణి ధ్విప వర్ణన చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేశారు.చెల్లం స్వరూప అమ్మవారి ఆలయంలో ఉన్న మరకత శ్రీచక్రానికి కుంకుమ పూజ భక్తి శ్రద్దలతో చేశారు.అనంతరం అన్నప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,ఎన్నం కిషన్ రెడ్డి, మార రాజేశం, గంగాధర్,మహేందర్,పాంపట్టి సులోచన,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన, రంగ స్వప్న,వనజ, గోపతి స్వప్న, లత, మానస,వోడనాలా లత, సుజాత,స్వాతి, స్రవంతి, రుచిత, నీరజ, సన్నిహిత, సుజాత, హర్షిని, త్రివేణి, వాణి, ఉషారాని, అర్చకులు శ్రీహరి, అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పరకామణి వ్యవహారంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు






- **ఇటువంటి సంఘటనలకు పూర్తి బాధ్యత టీటీడీ బోర్డుదే..**
- **పరకామణిలో జరిగే కానుకల లెక్కింపు ఆధునిక సాంకేతికతతో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు..**
- **ఏ చిన్న తప్పు జరిగినా కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్టే..**

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19:** అన్నమయ్య జిల్లా -:- తిరుమల పరకామణి వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. టీటీడీలో స్వామి వారికి భక్తులు సమర్పించే కానుకల లెక్కింపులో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేసింది. కానుకల లెక్కింపులో ఏ చిన్న తప్పు జరిగినా అది కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉందని కోర్టు హెచ్చరించింది.

**మోసాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత టీటీడీదే..**

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏం జరిగినా అది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇటువంటి సంఘటనలకు పూర్తి బాధ్యత టీటీడీ బోర్డుదేనని స్పష్టంగా పేర్కొంది. పరకామ-ణిలో జరిగే కానుకల లెక్కింపును పూర్తిగా ఆధునిక సాంకేతికతతో నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. లెక్కింపు ప్రక్రియలో ఏవన్ టెక్నాలజీ, కంప్యూటర్లు, డిజిటల్ పర్యవేక్షణ వ్యవస్థలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించింది. భక్తులు సమర్పించే ప్రతి రూపాయి, చివరి పైసా వరకు ఖచ్చితంగా లెక్కలోకి రావాలని కోర్టు పేర్కొంది. చోరీలు, మోసాలు, అవకతవకలు చోటుచేసుకోకుండా చూడటం టీటీడీ బాధ్యతనని హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణి లెక్కింపులో పర్యవేక్షణ వ్యవస్థ బలంగా ఉండాలని, ప్రతి దశను రికార్డు చేయాలని కోర్టు ఆదేశించింది. లెక్కింపు సమయంలో వీడియో రికార్డింగ్, డేటా నిల్వ, ఆటోమేటెడ్ సిస్టమ్స్ ద్వారా పూర్తి ట్రాకింగ్ జరగాలని సూచించింది. దీని ద్వారా భక్తుల నమ్మకం మరింత బలపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా తక్షణమే ఈ చర్యలను అమలు చేయాలని హైకోర్టు టీటీడీ బోర్డును ఆదేశించింది. ఆధునిక టెక్నాలజీని వినియోగించి పరకామణి వ్యవహారంలో సంపూర్ణ పారదర్శకత తీసుకురావాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది..

# కూటమి కోసం ఎన్ని అవమానాలు భరించడానికైనా సిద్ధం

- **ఎమ్మెల్యే ని అవమానించారంటూ జనసైనికుల్లో కట్టలు తెంచుకున్న ఆగ్రహం**
- **బత్తుల బలరామకృష్ణ**



నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19ది

అన్నమయ్య జిల్లా -:- రాజమండ్రిలోని అదికవి నన్నయ యూనివర్సిటీలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ పర్యటన సందరరేగా స్థానిక జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష్ణను అవమానించారంటూ జన సైనికులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. యూనివర్సిటీ గేట్ బయట కట్టిన తమ ఫ్లెక్సీలు తొలగింపుతో జనసైనికులు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పర్యటనలో పాల్గొనేందుకు వచ్చిన జనసేన మహిళా నేత, ఎమ్మెల్యే బత్తుల సతీమణి వెంకట లక్ష్మిని యూనివర్సిటీ నిర్వాహకులు అడ్డుకోవడంతో వివాదం ముదిరింది. ఒకానొక దశలో బత్తుల బలరామక ృష్ణ భార్యను మెడపై చేయి పెట్టి తోసేసారని జన సైనికులు, వీర మహిళలు మండిపడ్డారు. నారా లోకేష్ కార్యక్రమం కాసేపట్లో మొదలు కానుండగా ఈ గొడవ చోటు చేసుకుంది. జన సైనికులకు ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష్ణ సద్ది చెప్పారు. కూటమి కోసం అవమానాలు భరిం చేందుకు సిద్ధంగా ఉన్నామని బత్తుల బలరామక ృష్ణ అన్నారు. యూనివర్సిటీ ఉద్యోగి ఒకరు రాజానగరం పోలీసుస్టేషన్ లో ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే మాత్రం మంత్రి పర్యటనకు ఎటువంటి ఆటంకం కలగకూడదని, తర్వాత ఈ వివాదానికి సంబంధించి చర్యలు తీసుకుందామంటూ జన సైనికులను సముదా యించారు..

# ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **అధికార ఎమ్మెల్యేలను ప్రభుత్వం కట్టడి చెయ్యకపోవడంతోనే ఈ దారుణమైన పరిస్థితి..!**
- **సామంత రాజుల్లా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.. గుడివాడ అమర్ నాథ్**



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19 :** అన్నమయ్య జిల్లా -:- కూటమి సర్కార్‌పై మరో మారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ విమర్శలు గుప్పించారు. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌కు తీవ్ర భంగం కలుగుతోందని ఆయన చేసిన వ్యాఖ్యలు ఊపందుకుంటున్నాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వాళ్ల మనుషులు కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. భూ కబ్జాలు, భూ వివాదాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలు పెట్టుబడుల కోసం ముందుకొచ్చే ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయని ఇటు రాజకీయ వర్గాల్లో, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుందని గుడివాడ అమర్ నాథ్ తెలిపారు. ప్రత్యేకంగా భూ వివాదాలు, సివిల్ సెటిల్‌మెంట్ల విషయంలో ఎమ్మెల్యేల జోక్యం పెరుగుతుండటంతో పాలనా యంత్రాంగం చేతకాని స్థితిలో పడిపోయి ందన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేలను కట్టడి చేయలేక పోవడమే ఈ పరిస్థితికి కారణమని గుడివాడ అమర్ నాథ్ ఆరోపించారు. కలెక్టర్లు, ఎస్పీలను పిలిపించి క్లాస్ పీకడం వల్ల ప్రయోజనం ఉండదని, అసలు సమస్యకు మూలమైన ఎమ్మెల్యేలపైనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామంత రాజుల్లా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని అంటున్నారు. విశాఖను అంతర్జాతీయ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఈ భూ కబ్జాలు, అక్రమ జోక్యాలు పెద్ద అడ్డంకిగా మారుతు న్నాయని గుడివాడ అమర్ నాథ్ విమర్శించారు. పెట్టుబడులు పెట్టాలనుకునే ఇన్వెస్టర్లు భూ భద్రత, చట్టపరమైన స్థిరత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వెనకడుగు వేస్తున్నారనే సమాచారం కూడా బయటకు వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ద ృష్టి సారించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు చట్టానికి లోబడి వ్యవహరించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం సాధ్యమవుతుందని మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ స్పష్టం చేశారు..

# సంకెపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి డిసెంబర్ 19 శంకర్పల్లి న్యూస్ :** శంకర్‌పల్లి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సంకెపల్లి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచ్ గా దేశ్ పాండే శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా ఉప్పరి రవీందర్ సగర, వార్డ్ మెంబర్లుగా తాళ్లపల్లి రుక్కమ్మ, కవ్వగూడెం మల్లేశం యాదవ్, ఉప్పరి లావణ్య శ్రీనివాస్ సగర, తోకల గోవర్ధన్ యాదవ్, తోకల సబిత పరమేశ్వర్ యాదవ్ లు భారీ మెజారిటీతో విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే 5 సంవత్సరాలలో గ్రామాన్ని అభివ ృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టడం కోసం కృషి చేస్తానని, గ్రామాభివ ృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# సిమెంట్ రోడ్డు కు భూమి పూజ

**శ్రీవారి నగర్.. రామకృష్ణారావు నగర్ రోడ్...**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** కూటమిప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సుపరిపాలనలో భాగంగా చంద్ర గిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పంచాయతీ అభివృద్ధికి పెద్దపీట వేశారు శుక్రవారం తిరుప తి రూరల్ ఓటేరు పంచాయతీ లోని శ్రీవారి నగర్ రోడ్డు నుంచి రామకృష్ణారావు నగర్ మూడో రోడ్డు వరకు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు సిమెంట్ రోడ్డుకు భూమి పూజలు చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఓటేరు గ్రామపంచాయతీ దిన దిన అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతోందని ఈ సందర్భంగా శ్రీవారి నగర్ నుండి రామకృష్ణ రావు నగర్ మూడో వీధి వరకు సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేయడం జరిగిందని ఇదివరకు కొన్ని రోడ్లు పారిశుధ్య పనులు కూడా చాలా జరిగాయని ఆ పనులకు కావలసిన నిధులను మంజూరు చేస్తూ ఎమ్మెల్యే అన్ని విధాలా ఓటేరు గ్రామాన్ని అభివృద్ధి పరిచే దిశలో ఎన్నో కార్యక్రమాలు చేయిస్తున్నారని ఓటేరులో జరిగిన రోడ్డు పనులకు భూమి పూజలో స్థానిక తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ , సుదర్శన్,లోకేష్ అలాగే కూటమి నాయకులు ఈశ్వర్ శ్రీహరి,తెలుగుదేశం నాయకులు రంగయ్య, రమేష్ బాబు,మణికంఠ, ఉమాపతి గ్రామపంచాయతీ సెక్రటరీ నరసింహం తెలుగుదేశం సీనియర్ నాయకుల ు సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# కుప్పం బాదూరు విద్యార్థికి బంగారు పతకం

**రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రాపురం: మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఢిల్లీ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో బంగారు పథకం సాధించాడు. ఈ సందరరేగా శుక్రవారం కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజనికుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థి ఢిల్లీ, వ్యాయామ ఉపాధ్యాయులు గోపీనాథ్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుప్పం బాదూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఢిల్లీ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈనెల 16, 17 18 తేదీలలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్ -14 బాలబాలికల వాలీబాల్ పోటీలలో బాలుర విభాగం నందు చిత్తూరు జిల్లా జట్టు తరుపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. చిత్తూరు జిల్లా జట్టు సభ్యులలో ఢిల్లీ విశేషంగా రాణించి జట్టు మొదటి స్థానం నిలిపి బంగారు పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. విద్యార్థి ఢిల్లీ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు గోపీనాథ్ తనలోని ప్రతిభను గుర్తించి క్రీడల్లో రాణించేలా మెలకువలు నేర్పించి ప్రోత్సహించినట్లు పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మల్లెపల్లి గ్రామం నుండి మన్యంకొండ వరకు పాదయాత్ర



**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 19 :** నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా సత్యారం కతలప్ప విజయం సాధించడంతో శుక్రవారం నాడు కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో మన్యంకొండ దేవాలయం వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జి. వెంకటేష్, కే రాజు, ఆంజనేయులు, కే అరవింద్ మరికల్ లో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు.

# మండల జిపిఓ అధ్యక్షునిగా సదానందం





**నేటి సాక్షి, నల్లబెల్లి డిసెంబర్ 19 :** నల్లబెల్లి మండల గ్రామ పాలన అధికారుల సంఘం అధ్యక్షులుగా సదానందం గౌరవ అధ్యక్షులుగా రాగం సుదర్శన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో జిపిఓల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్నికలను జరుపుకున్నారు ప్రధాన కార్యదర్శిగా బి నాగరాజు కార్యదర్శిగా కే క్రాంతి. బి ఐలేష్ ఉపాధ్యక్షులుగా దాసరి సారంగం కోశాధికారిగా కె రవికుమార్ కార్యవర్గ సభ్యులుగా ఎం గోవర్ధన్ ఎస్ రాకేష్ ఎస్ సందీప్ జి రాజేష్ కె శ్యామ్ సిహెచ్ ఆరోగ్యం ఎన్ ఉపేందర్ టి చిరంజీవి టి పైడయ్య అనంతరం నూతన కార్యవర్గం ను తాసిల్దార్ ముప్పు కృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన వారిని అభినందిస్తూ శాలువా బోకే తొ సన్మానించారు ఈ కార్యక్రమంలో జిపిఓలతో పాటు మండల గిర్ధావర్ మాడ సంపత్ అదనపు గిర్ధావర్ చామంతి సీనియర్ సహాయకులు సలీం పాషా తోపాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# నష్టపరిహారం ఇప్పించి, న్యాయం చేయాలి

**చెలిమిల్ల గ్రామంలో మొక్కజొన్న, మినుము పంటపై గడ్డి మందు కొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని, నాకు నష్టపరిహారం ఇప్పించి, న్యాయం చేయాలి: లక్ష్మీనారాయణ (కౌలు రైతు).**



**నేటి సాక్షి 19 పాములపాడు:-** పాములపాడు మండలంలోని, చెలిమిల్ల గ్రామంలో సర్వే నెంబర్ 41/బిలో ఉన్న 6.81 సెంట్ల మొక్కజొన్న, మినుము పంటపై దుండగులు గడ్డిమందు కొట్టి నాశనం చేశారని కౌలు రైతు జి.లక్ష్మీనారాయణ, తండ్రి ప్రసాద్ విలేకరులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతు జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేను చెలిమిళ్ళ గ్రామంలోని జి.మురళి, తండ్రి ఎల్ల స్వామి కి చెందిన 41/బీలో ఉన్న 6.81 సెంట్ల పొలాన్ని రెండు లక్షల రూపాయలకు కౌలుకు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇందులో నాలుగు ఎకరాలు మొక్కజొన్న, 2.81 సెంట్ల లో మినుము పంట వేయడం జరిగిందన్నారు. ఈ పంటలకు 2 లక్షల, 70 వేల రూపాయల పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. అయితే ఈనెల 17వ తేదీ బుధవారం రోజున రాత్రి సమయంలో నాకు పంటలు బాగా పండుతున్నాయని ఓర్చలేక వల్లపు రెడ్డి.విజయ భాస్కర్, తండ్రి వెంకటస్వామి నా మొక్కజొన్న, మినుము పంటపై గడ్డి మందు కొట్టి నాశనం చేయడం జరిగింది. గతంలో కూడా ఈ విధంగానే గడ్డి మందు కొట్టి నాశనం చేసి భయభ్రాంతులకు నన్ను గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి అధికారులు విచారణ జరిపి నాకు పంట నష్టం కలిగించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని, నాకు నష్టపరిహారం ఇప్పించి, న్యాయం చేయాలని కోరారు.

# నిత్య శ్రామికులు ఏపి సియం చంద్రబాబు నాయుడు


- ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ చిత్ర పటంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నారు
- ఎన్డీఏ సర్కార్ సహకారంతో నవ్యాంధ్ర సాధనకు పాటు పడుతున్నారు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- ఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబుకు సాదర స్వాగతం పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు (ఢిల్లీ) 19 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ చిత్ర పటంలో నిలపడమే లక్ష్యంగా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్య శ్రామికులుగా పనిచేస్తున్నారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నవ్యాంధ్ర సాధనకు పాటు పడుతున్నారని తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం దేశ రాజధాని హస్తినకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కేంద్ర మంత్రులు, ఏపీ కూటమి ఎంపీల బృందంతో కలిసి సాదర స్వాగతం పలికారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని చెప్పారు. చంద్రబాబు నాయుడు కృషితో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయనీ,ఇప్పటికే 13 లక్షల 26 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ఆయన తెలిపారు. చంద్రబాబు తన పట్టుదల ఓపికతో రాను అన్న పారిశ్రామికవేత్తలనే ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చేశారనీ.., ఆయన చిత్తశుద్ధే దీనికి నిదర్శనం అన్నారు. ఈ విషయాన్ని పారిశ్రామిక వేత్తలు స్వయంగా అనేక వేదికల మీద చెబుతున్నారని ఎంపీ దగ్గుమళ్ళ తెలియజేశారు. ఇప్పటికే సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చి వాటి కార్యకలాపాలను ప్రారంభించాయనీ.., ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రిక విజన్ 2047 విజయాన్ని సూచిస్తుందన్నారు.

# అపోలో నాలెడ్జ్ సిటీలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, డిసెంబర్ 19:** అపోలో నాలెడ్జ్ సిటీ విద్యార్థులు శుక్రవారం సాయంత్రం ప్రీ-క్రిస్మస్ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. క్రిస్మస్ సందడి ప్రతిబింబించేలా క్యాంపస్‌ను ఆకర్షణీయంగా అలంకరించారు. దీపాలు, క్రిస్మస్ ఆటపాటలతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. సంగీతం, క్యారల్స్‌తో క్యాంపస్ అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ వేడుకలకు ది అపోలో యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. క్రిస్మస్ కేవలం సంబరాల పండుగ మాత్రమే కాకుండా బాధ్యతను గుర్తు చేసే సందర్భమని పేర్కొన్నారు. ప్రతి మనిషిలో మానవత్వాన్ని పెంపొందించే సందేశమే క్రిస్మస్ అని, అది సార్వత్రిక విలువలతో నిండి ఉందని తెలిపారు. ఈ క్రిస్మస్ నుంచి వచ్చే క్రిస్మస్ వరకు అందరి జీవితాల్లో ఆనందం, శాంతి నిరంతరం నిలవాలని ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ క్యారల్స్, సంగీత కార్యక్రమాలు, స్కిట్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శాంటా తాతలు విద్యార్థులకు గిఫ్ట్‌లు అందజేసి పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశారు. రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు, ఏఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్రాడే జె అగస్టీన్, యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, అధ్యాపకులు, యూనివర్సిటీ అధికారులు ఈ వేడుకల్లో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆనందం, ఐక్యత, స్నేహభావాల మధ్య ప్రీ-క్రిస్మస్ వేడుకలు ఆనందంగా ముగిశాయి.

# పెరుమాళ్ళపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ కార్యక్రమం

- డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మూడోవ రోజు పెరుమాళ్ళపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ కార్యక్రమం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురుకుప్పం :** మండలంలోని డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ తరపున స్పెషల్ క్యాంప్ మూడవ రోజు క్యాంపును వెదురుకుప్పం మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి.మంగళ గౌరీ,గ్రామ సర్పంచ్ బి.శశి ఆనంద రెడ్డి గారు ప్రారంభించారు. కార్యక్రమంలో మూడవ రోజు 49మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మరియు నలుగురు కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య భద్రత మరియు పరిశుభ్రత కార్యక్రమాన్ని విడతల వారిగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పురవీధులలో అవగాహన సదస్సులను మరియు స్త్రీల ఆరోగ్య సంరక్షణ విధానాలను విడతల వారీగా గ్రామంలో జరపబడెను. అదేవిధంగా సామాజిక ఆరోగ్య భద్రత , పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన గ్రామ సదస్సును నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్లు డాక్టర్ డి.లావణ్య కుమారి, డాక్టర్ వి.నాగేశ్వరరావు, మరియు వై.శ్రీనివాసులు ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మసీదులలో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు



- ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రార్థనల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న - నిస్సార్ అహ్మద్..

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19 :** అన్నమయ్య జిల్లా :- ముస్లింలకు పవిత్రమైన శుక్రవారం నాడు (జుమా) మధ్యాహ్న సమయంలో ఆయా మసీదులలో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు (జుమా నమాజ్) చేయడం పెద్దల కాలం నుండి ఆనవాయితీగా వస్తా ఉందని వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గ పరిధిలోని నిమ్మనపల్లె మండల కేంద్రమైన చౌకిళ్లవారిపల్లి గ్రామంలో గల మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనేందుకు శుక్రవారం నిస్సార్ అహ్మద్ తోటి ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. గ్రామ ముస్లిం మైనార్టీ సోదరులు, గ్రామ వైసీపీ శ్రేణులు ఆహ్వానం మేరకు చౌకిళ్లవారిపల్లి గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోకి విచ్చేసిన నిస్సార్ అహ్మద్ ను పార్టీ ముస్లిం మైనార్టీ సోదరులు, స్దానిక ముస్లిం మత పెద్దలు, వైసీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ పెద్దలను ఆత్మీయ పలకరింపుతో యోగక్షేమాలు అడిగి విచారిస్తూ గ్రామ మహిళలకు అభివాదం చేస్తూ మసీదు ప్రాంగణం వరకు కాలి బాటన నడిచొచ్చారు. మసీద్ ప్రాంగణం వద్దకు చేరుకోగానే మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు గౌరవ మర్యాదలతో దుశ్శాలువాలు కప్పి, పూల బొకే అందించి మసీదు లోనికి ఆహ్వానించారు. అనంతరం తోటి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనానంతరం మత పెద్దలను ఆప్యాయంగా పలకరించి మసీదు సమస్యలపై ఆరా తీశారు. మసీదు అభివృద్ధికి సహకరిస్తానని మసీదును మరింత అభివృద్ధి చేసుకుందామని ఇందులో పార్టీలకతీతంగా ముందుకు రావాలని దేవుళ్ళ ప్రార్థనల వద్ద పూర్తిగా రాజకీయాలను పక్కనపెట్టి అందరం ఏకమై సహకరించుకుంటూ అభివృద్ధి చేసుకుందామని నిస్సార్ అహ్మద్ చెప్పడంతో తోటి ముస్లిం, మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో కలియ తిరుగుతూ స్దానికులతో మాట్లాడారు. గ్రామ సమస్యపై విచారించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి తనను కలవాలని తక్షణమే పరిష్కారం చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి షేక్ సయ్యద్ సాబ్, గులాం అలీ, చాంద్ బాషా, సయ్యద్ బాషా, రఫీ, గౌస్, అన్వర్, ఇస్మాయిల్ ఖాన్, సద్దాం, షఫీ, మౌలా, దావూద్, ఎన్. నవాజ్, షానవాజ్, ఫక్రుద్దీన్, ఖిజర్ ఖాన్, నూర్ మొహిద్దీన్, సాదిక్, సమద్, ఎస్ అబ్దుల్ అబ్దుల్లా, జైన్, అబ్దుల్లా భాయి యాసీన్, సాదిక్, రియాజ్ మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
20 డిసెంబర్ 2025


# నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన అందెలా

- **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆశీస్సులతో....చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం - శ్రీరాములు అందెల**




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తమ వార్డు మెంబర్లతో కలిసి మండల అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మరియు పాలకవర్గాన్ని శ్రీరాములు ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు గారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆశీస్సులతో అదే విధంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని చిట్టచివరి వ్యక్తి వరకు చేరేలా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే సత్తాను కొనసాగించి భారతీయ జనతా పార్టీకి అఖండ మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గానుగుపేట అంజమ్మ, ఆకులమైలారం సర్పంచ్ ఏ నరేష్, బేగంపేట్ సర్పంచ్ జాపాల పూజా హరిబాబు, దాసర్లపల్లి సర్పంచ్ టేకుమట్ల బాలరాజు, ఆకులమైలారం ఉప సర్పంచ్ అచ్చన్న సురేష్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆకర్షణీయ పథకాలను అందిస్తుంది



**గ్రామీణప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం ఆకర్షణీయ పథకాలను అందిస్తుంది : ఎమ్మెల్యే పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకం ద్వారా నూటికి నూరుశాతం అమలు చేస్తారని అదే విధంగా ఇలాంటి పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి వస్తారని చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు శుక్రవారం తిరుపతి రూరల్ మండలంలోని మంగళం, పైడిపల్లి గ్రామంలో మహిళా సంఘాలసభ్యుల కు పెరటి కోళ్ళు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమానికి హాజరైన ఆమెకు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు అనంతరం పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఎదుగుదల కూటమి ప్రభుత్వం ప్రథమ లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగా దుర్గసముద్రం పంచాయతీ పైడిపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు కూటమి ప్రభుత్వం పెరటి కోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒక్కొక్క సభ్యురాలు 3100 రూపాయలు కడితే 8 పెట్టలు, 3 పుంజులు కిట్టు రూపంలో మంజూరు చేస్తుందన్నారు. ఇలా తిరుపతి రూరల్ మండల పరిధిలో 116 కిట్లు మంజూరైనట్లు సుధా రెడ్డి తెలిపారు మహిళలు అంచలంచెలుగా ఎదగడానికి ఏదో ఒక అవకాశం అని అన్నారు. పెరటి కోళ్ళు కిట్లను సంఘ సభ్యులకు పులివర్తి సుధా రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊరిబిండి మౌనిక మునిశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పేరును దేశప్రజల నుంచి వేరు చేసే కుట్ర

- **యూపీఏ హయాంలో ఉపాధి హామీ పథకం పక్కాగా అమలు**
- **సోనియా, రాహుల్ గార్లను వేధిస్తున్న మోడీ సర్కార్: కేఎల్ఆర్**



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించటం చరిత్రను కాలరాయటమేనని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి. ప్రతిపక్షాలు, ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా... చట్టసభ సభ్యుల హక్కులను కాలరాస్తూ... బిల్లుకు ఆమోదం తెలపటం బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని కేఎల్ఆర్ అన్నారు. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) పథకాన్ని బలవంతంగా దేశ ప్రజలు, ఉపాధి హామీ కూలీలపై రుద్దటమేనని కిచ్చెన్న బీజేపీపై మండిపడ్డారు. జాతిపిత పేరును భారతీయుల మనసుల నుంచి వేరు చేసే కుట్రకు ఎన్డీఏ ప్రభుత్వం చేస్తుందని లక్ష్మారెడ్డి విమర్శించారు.

### గాంధీ కుటుంబంపై మోడీ కక్ష సాధింపు: కేఎల్ఆర్

దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై బీజేపీ కేంద్ర సర్కార్, మోడీ కక్ష సాధింపునకు నేషనల్ హెరాల్డ్ కేసే నిదర్శనమని కిచ్చెన్న మండిపడ్డారు. సోనియాగాంధీజీ, రాహుల్ గాంధీజీలపై ఈడీ వేసిన ఛార్జిషీట్ ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిందని... న్యాయస్థానంలో సత్యమే గెలిచిందని లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ... రాజ్యాంగ సంస్థలను పావులుగా కేంద్ర సర్కార్ వాడుకుంటుందని కేఎల్ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.


# ఎస్పీఈ చట్టాన్ని పునరుద్ధరించాలి




- **మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చీకోటి శ్రీధర్**

**నేటిసాక్షి, కరీంనగర్:** కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ (ఎస్పీఈ యాక్ట్ 1976)ను పునరుద్ధరించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు చీకోటి శ్రీధర్ మాట్లాడుతూ 4 కొత్త కార్మిక చట్టాలతో దేశంలోని కార్మికవర్గానికి, మెడికల్, సేల్స్ రిప్స్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. యూనియన్ ఏర్పాటుచేసుకొనే హక్కును, న్యాయమైన సమస్యల పరిష్కారానికి సమ్మె చేసే హక్కును కాలరాసేలా ఈ చట్టాలున్నాయని తెలిపారు. మెడికల్, సేల్స్ రిప్స్ కోసమే ఏర్పాటుచేసిన ఎస్పీఈ యాక్టు 1976 కూడా రద్దు చేయడంతో అపాయింట్మెంట్ లెటర్ రాకపోవడం, కనీస వేతన చట్టం, గ్రాట్యుటీ చట్టం లాంటి ఎన్నో చట్టాల అమలు ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. పాత చట్టం ప్రకారం అమలవుతున్న సెలవులు తగ్గిపోతాయని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్పీఈ యాక్టు 1976ను యథావిధిగా అమలుచేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ చట్టాలు తయారుచేసే సమయంలో యూనియన్‌గా తామిచ్చిన సలహాలు, సూచనలు పొందుపరచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ మెడికల్, సేల్స్ రిప్స్ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ ధర్నాలో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు జీ. విద్యాసాగర్, ఎ. సదానందచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. అంజయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్, టీఎంఎస్ఆర్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే. వెంకటేశ్వర్లు, పీ. హరీష్, ఉపాధ్యక్షులు బాలకిషన్, సహాయ కార్యదర్శులు పి. నరేందర్, కె. మదన్‌మోహనాచారి, కోశాధికారి కె.సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులకు మస్జిద్ కమిటీ సన్మానం



**నేటిసాక్షి, తిమ్మాపూర్, డిసెంబర్ 19:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామ సర్పంచుగా ఇటీవల ఎన్నికైన తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు దంపతులతో పాటు పాలకవర్గాన్ని మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తిమ్మాపూర్ మండలంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన సర్పంచుకు శుభాకాంక్షలు తెలిపారు. పాలకవర్గ సభ్యులకు శాలువా కప్పి, స్వీట్లు తినిపించారు. అనంతరం పాలకవర్గ సభ్యులు మస్జిద్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోగూరి అంజలి నరసింహ రెడ్డి, మస్జిద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అలియోద్దీన్, గౌరవ అధ్యక్షుడు శౌకత్ అలి, ఉపాధ్యక్షుడు బాబు పటేల్, సెక్రెటరీ మహమ్మద్ నిస్సార్, సహాయ కార్యదర్శి నిహాల్, కోశాధికారి సయ్యద్ హుస్సేన్, సభ్యులు జుబెర్, సోహెల్, ఖాజా పాషా, అజామ్, అమినొద్దిన్, ఖాసిం, అజీమ్, యూసఫ్ జానీ, ఎండీ నిస్సార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్ కు 5జీ ఫోన్లు అందించిన ఎమ్మెల్యే ఆరణి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** తిరుపతి అర్బన్ ప్రాజెక్ట్ రాస్ ఆధ్వర్యంలోని అంగన్వాడీ సూపర్ వైజర్స్, వర్కర్స్ కు ప్రభుత్వం మంజూరు చేసిన 5జీ ఫోన్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. సీడీపీఓ సుధారాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ సూపర్ వైజర్స్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఫోన్ల పంపిణి లో పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పారదర్శకంగా అందించేందుకు 5జీ ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ కు ప్రాధాన్యత ఇస్తున్నదని దీనికి అనుగుణంగా ఉద్యోగులు మారాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అంగన్వాడీ వర్కర్స్, సూపర్ వైజర్స్ నిత్యం వినియోగించే యాప్స్ లో డేటా అప్లోడ్ చేసేందుకు 5జీ నెట్వర్క్ కలిగిన ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలు సంపూర్ణంగా సాధించాలంటే కచ్చితమైన సమాచారం అంగన్వాడీలు అందించాలని ఆయన కోరారు.

# రామకృష్ణయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా కవిత తిరుపతయ్య



**నేటి సాక్షి నారాయణపేట డిసెంబర్ 19 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని రామకృష్ణాయ పల్లి గ్రామ సర్పంచ్ గా కవిత తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ గా నారాయణరెడ్డి ని ఎన్నుకున్నారు. వార్డు వాడు సభ్యులుగా కాజా పాషా తిరుపతయ్య మన్నెమ్మ గోపాల్ నాయక్ సరోజ శంకర్ నాయక్ గోపి నాయక్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత తిరుపతయ్య మాట్లాడుతూ రామకృష్ణ పల్లి గ్రామ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# మహేశ్వరం సర్పంచ్ నవీన్‌ను అభినందించిన ఎమ్మెల్యే

- మహేశ్వరం సర్పంచ్ నవీన్‌ను అభినందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం:మహేశ్వరం మండలం లో మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన మునగపాటి నవీన్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులందరినీ బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శసబితా ఇంద్రారెడ్డి శాలువాలతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నమస్కారాలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం గ్రామ అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయబోనని, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య, ఆనందం, సుధీర్ గౌడ్, మినాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు, వృద్ధులకు బట్టలు పంపిణీ



- వేంపెంట గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు బట్టలు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ, సింగపూర్ నాగేశ్వరావు సతీమణి టేకూరి రేణుక

**నేటి సాక్షి 19 డిసెంబర్ పాములపాడు :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు తరఫున మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఆయన సతీమణి టేకూరి. రేణుక, కుమారులు టేకూరి. కుందన్, టేకూరి. యువ లు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఆయన సతీమణి టేకూరి. రేణుక లు మాట్లాడుతూ అందరితోపాటు వాళ్లు కూడా అన్ని పండుగలకు మంచి దుస్తులు వేసుకొని సంతోషంగా గడపాలని ప్రతి సంవత్సరం వికలాంగులకు, వృద్ధులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగులమని, వృద్ధులమని అధైర్యపడొద్దు మీకు అన్ని విధాలుగా మేము తోడుగా ఉంటామని పిలుపునిచ్చారు. ఈ సమాజ సేవా కార్యక్రమాలు గత 17 సంవత్సరాలుగా వేంపెంట గ్రామం మొదలుకొని సింగపూర్ దేశం వరకు నిరంతరం కొనసాగు తున్నాయన్నారు. మా కుటుంబం రాజకీయాలకతీతంగా, కుల మతాలకు అతీతంగా, పేదరిక నిర్మూలన కోసం మతసామరస్యంతో మానవత్వంతో అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించి, చేయూతను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, సుబ్బారావు, మద్దూరు ప్రసాద్, చిన్నస్వామి ఆచారి, శేషిరెడ్డి, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్సీస్ స్కీమ్ స్కాలర్‌షిప్ ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

- మైనారిటీ విద్యార్థుల కోసం చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కీమ్ స్కాలర్‌షిప్ కింద ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం.
- డిసెంబర్ 20 నుండి జనవరి 19 వరకు దరఖాస్తు గడువు
- పేట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ.రషీద్,

**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 19:** జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి ఎం ఏ. రషీద్ ప్రెస్ నోట్ విడుదల చేస్తూ, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ నిర్వహించిన చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం (సీఎంఓస్)ఫాల సీజన్ ( ఫాల్ సీజన్లో) 2025 కింద, విదేశాలలో ఉన్నత విద్య (పోస్ట్ గ్రాడ్యుయేట్/పిహెచ్‌డి) చదువుతున్న మైనారిటీ విద్యార్థుల (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ) నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అమెరికా, యుకె, ఆస్ట్రియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్ మరియు న్యూజిలాండ్ వంటి విదేశీ దేశాల గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలలో (1.07.2025 నుండి 31.12.2025 వరకు) పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా పిహెచ్‌డి అధ్యయనాలలో ప్రవేశం పొందిన మరియు ప్రభుత్వ అర్హత నియమాలన్నింటినీ నెరవేర్చిన అర్హతగల అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్‌లో (www.telanganaepass.cgg.gov.in) సమర్పించవచ్చని ఆయన అన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చని శంకరాచారి తెలిపారు. తరువాత, దరఖాస్తు హార్డ్ కాపీ మరియు అవసరమైన పత్రాలు/ధృవపత్రాలను 20-02-2026 సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ, నారాయణపేటకు సమర్పించండి. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ. 20 లక్షలు మరియు రూ. 60,000 వన్-వే విమాన ఛార్జీ (లేదా వాస్తవ ఛార్జీ, ఏది తక్కువైతే అది) ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. పత్రాల పరిశీలన సమయంలో నకిలీ సర్టిఫికెట్లు ఉంటే అభ్యర్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వయస్సు, విద్యార్హత, వార్షిక ఆదాయం మరియు ఇతర ముఖ్యమైన వివరాలతో సహా పథకం యొక్క అన్ని వివరాల కోసం, వెబ్‌సైట్‌ను సందర్శించండి. నారాయణపేటలో అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈ సువర్ణ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి ఎం ఏ. రషీద్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి, (కలెక్టరేట్ కాంప్లెక్స్) ని సంప్రదించండి.

# బుకింగ్ ద్వారానే యూరియా అమ్మకాలు

- భూమి విస్తరణ ఆధారంగా దఫాలుగా యూరియా పంపిణీ..
- రైతులకు అవగాహన కల్పించడం కోసం అధికారుల సహాయం..
- కూసుమంచి వ్యవసాయ అధికారి రామడుగు వాణి..



**నేటి సాక్షి పాలేరు ,డిసెంబర్ 19 :** కూసుమంచి మండలంలోని నేలపట్ల ,పెరికసింగారం గ్రామాలలో రైతులకు యూరియా బుకింగ్ యాప్ గురించి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సోమవారం నుండి అన్ని ఎరువుల దుకాణాలలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరుగుతాయని, రైతులు ఆండ్రాయిడ్ మొబైల్లో గూగుల్ ప్లే స్టోర్ లో యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.. మండలంలో యూరియా అందుబాటులో ఉన్న దుకాణాల ద్వారా బుక్ చేసుకుని యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. రైతులు వేసిన పంటల ఆధారంగా ఎకరాకు సరిపడ మోతాదులో యూరియా అందించబడుతుందని తెలిపారు. ఎకరంలోపు రైతులకు ఒకేసారి ఇవ్వబడుతుందని, ఐదు ఎకరాల లోపు రైతులకు రెండు దఫాలలో యూరియా అందించబడుతుందని, 5 నుండి 20 ఎకరాలలో రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల పైబడిన రైతులకు నాలుగు దఫాలలో యూరియా అందించబడుతుందని తెలిపారు.. ప్రతి దఫాకు 15 రోజుల వ్యవధి ఉంటుందని తెలియజేశారు. ఏదైనా కారణం వల్ల రైతులు ఏరియా బుక్ చేసుకున్న 24 గంటల్లోపు యూరియా తీసుకొనట్లయితే వారి బుకింగ్ క్యాన్సిల్ అవుతుందని, మరల వారు 24 గంటల తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ వినియోగ విషయంలో రైతులు ఎటువంటి సమస్యలు లేకుండా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతులకు యూరియా బుకింగ్ లో సహాయపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, సాయిరాం ,వంశీ ,నవీన్ , రవికుమార్ ,రవీందర్ ,సౌమ్య , ప్రియాంక, రైతులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమాన్ని మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు నాయకన్ గూడెం,కిష్టాపురం,పాలేరు, చేగోమ్మ, జీళ్ళచెరువు, పోచారం గ్రామాలలో నిర్వహించారు.

# గ్రూప్ 3 ఫలితాలలో తిగుల్ ఉపాధ్యాయుడి ఎంపిక

## డి.ఎస్.ఇ హెచ్ ఓ డి లో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం



**నేటిసాక్షి : జగదేవ్ పూర్ డిసెంబర్ 19 :** ఇటీవల ప్రకటించిన గ్రూప్ 3 ఫలితాలలో జగదేవ్ పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నరేష్ ఎంపికయ్యాడు. 2024లో నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షలకు హాజరైన నరేష్ తాజాగా ప్రకటించిన ఫలితాలలో 702 ర్యాంకు సాధించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లోని హెచ్ఓడి విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యాడు. కాగా నరేష్ ప్రస్తుతం రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నరేష్ గతంలో గ్రూప్ 2 పరీక్షలు ఉత్తీర్ణుడై ఇంటర్వ్యూ వరకు వెళ్లినప్పటికీ ఉద్యోగం సాధించలేకపోయాడు తాజాగా గ్రూప్ త్రీ లో ఉద్యోగం సాధించడంతో తిగుల్ గ్రామస్తులు, స్నేహితులు తోటి ఉపాధ్యాయులు నరేష్ ను అభినందించారు.

# మంది పల్లి గ్రామ సర్పంచ్ గా సురేందర్ రెడ్డి

## గ్రామ ఉపసర్పంచ్ గా చెట్టుకింద నరేష్...



**నేటి సాక్షి నారాయణపేట, డిసెంబర్ 19 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంది పల్లి గ్రామ సర్పంచ్ గా సురేందర్ రెడ్డి ఎంపికయ్యారు అదేవిధంగా ఉప సర్పంచ్ గా చెట్టుకింద నరేష్ వార్డు సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మందపల్లి గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలను నెరవేరుస్తామన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆయన వివరించారు. వార్డు సభ్యులు చంద్రకళ చింతల వెంకటయ్య అరుణ దాసరి యశోద కొండపూర్ నరేష్ చింతల భావ్య బిఆర్ఎస్ పార్టీ డిఎస్పి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 3

# టెట్ పరీక్షను వాయిదా వేయాలి

## స్వేరో జిల్లా అధ్యక్షులు బండారి సునంద్



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల్ :** జనవరి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ను వాయిదా వేయాలని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరో జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణలో చాలామంది పాల్గొన్నారని తెలిపారు. ఎన్నికలు అయిపోగానే వారికి టెట్ పరీక్షకు సిద్ధం కావడానికి తగిన సమయం లభించలేదన్నారు. అందువలన పరీక్షకు సిద్ధం అవ్వడానికి వారికి తగిన సమయం ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. టెట్ ఎగ్జామ్ షెడ్యూల్ మార్చవలసిందేనని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరో అధ్యక్షులు బండారు సునంద డిమాండ్ చేశారు

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

## బీసీ సంఘం నాయకులు భగవాన్ యాదవ్



**నేటి సాక్షి, ఎండపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల నాన్చుడు వైఖరి వీడానాడి రాబోయే జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనైనా 42% రిజర్వేషన్లు అమలు చేసి, చట్టబద్ధత కల్పించి ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల డిక్లరేషన్ లో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు అమలు చేయకుండా జాప్యం చేయడం సరికాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై జిఓ 9 తీసుకువచ్చి గవర్నర్, రాష్ట్రపతి లకు పంపి, దాన్ని రద్దు చేసి జిఓ 46 తీసుకువచ్చి ఎన్నికలు నిర్వహించడం బీసీలకు నమ్మక ద్రోహం చేయడమేనని వ్యాఖ్యానించారు. బీసీలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కావాలని ఎన్ని పోరాటాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మొండి" చేయి" చూపడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ పేదలకు ఇచ్చే రిజర్వేషన్లకు అడ్డురాని సుప్రీం కోర్టు నిబంధన బీసీ లకు మాత్రం అడ్డు రావడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఉన్న బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షులు కనువిప్పు చేసుకుని, జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో చట్టబద్ధతో కూడిన బీసీ రిజర్వేషన్ల అమలుకై కృషి చేయాలని డిమాండ్ చేశారు.

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
20 డిసెంబర్ 2025



# శోభాయమానంగా ప్రారంభమైన శోభాయాత్ర





- బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమంలో శోభాయమానంగా ప్రారంభమైన శోభాయాత్ర .. భక్తులకు ఆశీర్వచనాలు అందించిన గురూజీ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలంలోని సి రామాపురం లో వున్న బ్రహ్మశ్రీ గురుజి ఆశ్రమంలో శోభాయమానంగా శోభాయాత్ర సాగింది ముందుగా సి రామాపురం లో వెలసిన శ్రీ విరుపాక్షమ్మ ఆలయంలో బ్రహ్మశ్రీ గురూజీ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అనంతరం భారత దేశంలోని అని ప్రదేశాల శాంతి కోసం ఆశ్రమం 9 రోజుల పాటు సాగనున్న అష్టలక్ష్మి నవరాత్రి హెూమాలు నిర్వహించనున్నారు రామాపురం లోని విరూపాక్షమ్మ ఆలయం నుంచి పెద్ద ఎత్తున పూజలు చేసిన కలశాలతో పలు రాష్ట్రాల్లో దంపతులు ,మహిళలు , భక్తులు ,శివ నామస్మరణతో వైభవోపేతంగా శోభా యాత్ర గురూజీ ఆశ్రమం వరకు కొనసాగింది ఈ సందర్భంగా గురూజీ గురువానంద ఆశ్రమం వరకు అందరిని ఆశీర్వదిస్తూ పాల్గొన్నారు భక్తి పారవశ్యంతో మేళ తాళాలకు అనుగుణంగా భక్తులు చిందులు వేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు తొమ్మిది రోజులు పాటు సాగే అష్టలక్ష్మి హెూమాలలో భక్తులు పాల్గొని ఆశీర్వాదాలు పొందాలని గురూజీ గురువానంద అన్నారు

# సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుపొందాం



రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుపొందామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల గెస్ట్ హౌస్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు గాజేంగి నందయ్యతో కలిసి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ... గత అసెంబ్లీ, పార్లమెంట్, ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, సర్పచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారు. కేటీఆర్, హరీష్ రావులు గడిచిన ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పై వ్యక్తిగతంగా విమర్శించారు,కాని ప్రజలు జవాబు చెప్పారని అన్నారు. తనపై కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి విషయంలో వీడియోలు చూపిస్తూ సంవత్సరంలో ధర్మపురికి చేస్తానన్న హామీలు నెరవేర్చలేదని ధర్మపురి ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ ఈశ్వర్ అసత్య ప్రచారం చేస్తున్నారు. వెల్గటూరు మండలం పైడిపెల్లి ఘటనపై ఎస్పీని విచారణకు ఆదేశించా ఘటనకు భాద్యులైన వారిపై, పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కోరుట్లలో 1200 మందికి పైగా భక్తులకు అన్నదానం

- సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
- రుద్రాభిషేకం, అన్నపూజల అనంతరం అన్నప్రసాద వితరణ
- ప్రతి అమావాస్యకు అన్నదానం కొనసాగిస్తామని నిర్వాహకుల ప్రకటన



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కల్లూరు రోడ్ సబ్‌స్టేషన్ సమీపంలోని శ్రీ హనుమాన్ దేవాలయం ఎదుట ఈ కార్యక్రమం భక్తుల ఆశీస్సులతో, దాతల సహకారంతో అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సుమారు 1200 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## వైదిక పూజలతో ప్రారంభమైన సేవా కార్యక్రమం

కార్యక్రమానికి ముందు స్థానిక హనుమాన్ దేవాలయంలో అర్చకులు కృష్ణ పంతులు వైదిక నిర్వహణలో రుద్రాభిషేకం, అన్నపూజ, గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో సాగింది.

## 'ఎవరూ ఆకలితో ఉండకూడదు'అనే సేవా సంకల్పం

అమావాస్య రోజు పితృ దేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తియే ఈ కార్యక్రమం యొక్క నిజమైన విజయమని వారు పేర్కొన్నారు.

## ప్రతి అమావాస్యకు అన్నదానం కొనసాగింపు

ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి అమావాస్య రోజున కోరుట్ల పట్టణంలోని ఏదో ఒక ప్రాంతంలో ఈ అన్నప్రసాద సేవను నిరంతరంగా కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులకు సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు కంఠం సదాశివ, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కేజీ కృష్ణ, శ్రీపతి రమేష్, మంచాల రాజలింగం స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వచ్ఛంద సేవకులు ఆడెపు నరేష్, అల్లాడి ప్రవీణ్, చౌదరి పూర్ణిమ, పద్మ, అడ్డాల ప్రభాకర్, సమ్మెట మల్లయ్య, వనపర్తి లింగయ్య, కొత్త గణేష్, పిడుగు గుణాకర్ రెడ్డి, వనపర్తి ఆంజనేయులు, అల్లాడి మహేష్, నార్ల ప్రకాష్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్, ఎలిమి బుచ్చన్న, చెన్న నరహరి, తడక రాజు, వేముల సుజీత్, మిట్టపల్లి బుచ్చిరెడ్డి, చాడ శ్రీనివాస్, కూరగాయల శేఖర్, పిన్నం శెట్టి జనార్ధన్ తదితరులు సేవలందించారు.

# వైయస్ఆర్‌సీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలి

## సజ్జల పిలుపు..



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19 :** అన్నమయ్య జిల్లా :- 35 రోజుల పాటు వైయస్ఆర్‌సీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆ పార్టీ రాష్ట్ర కో - ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. తాడేపల్లి లోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సజ్జల మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం, కమిటీల నియామకాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. 'రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీలు పూర్తవ్వాలని తద్వారా పార్టీకి 16 నుంచి 18 లక్షల సైన్యం రెడీ అవుతుందని కమిటీల నిర్మాణం పూర్తి కాగానే ఐడీ కార్డులు ఇస్తామని కమిటీలలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యతనివ్వాలని ఉత్సాహంగా పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలని కార్యకర్తల కష్టంతోనే కోటి సంతకాల ఉద్యమం సక్సెస్ అయిందని పార్టీకి కార్యకర్తలే మూలవేర్లని అలాంటి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని వాళ్లు ఎటువంటి ఆపదలో ఉన్న తక్షణమే సహకారం అందించాలని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు..

# విలేకరి అంతోటి రామును పరామర్శించిన...

## బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి..



**నేటి సాక్షి పాలేరు ,డిసెంబర్ 19 :** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాలుకు సంబంధించిన శస్త్ర చికిత్స పూర్తి చేసుకొని కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెలుగు దినపత్రిక విలేఖరి అంతోటి రామును బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.. వారు త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 8వ వార్డు నెంబర్ గా గుండా ఉపేందర్ రెడ్డి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న క్రమంలో ఎన్నికల సంబధిత విషయాలు, వార్డు సంబధిత సమస్యలు, కూసుమంచి పట్టణం సమస్యలు ప్రస్తావించడం, వాటి పరిష్కారం మార్గాలను చర్చించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దామళ్ల కోటి, అడపా శివ, మహమ్మద్ తాహిర్ హుస్సేన్, మండల బీజేపీ నాయకులు పొన్నం ఉపేందర్ నాయుడు తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా చల్ల బాబు జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 19:** పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బస్టాండ్ నందు చల్ల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ప్రారంభించారు. పుంగనూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చల్లా రామచంద్రారెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని గువ్వల రమేష్ రెడ్డి అన్నారు సమకాలిన రాజకీయాలకు చల్లా బాబు ఆదర్శప్రాయుడన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక శివాలయంలో చల్లా బాబు అభ్యున్నతి కోసం విశేష పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్ ముని వెంకటప్ప జంపాల శ్రీనివాసులు వెంకటరమణ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంపల్లి టింబర్ డిపోలో కలప అమ్మకం



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 19 :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కగజ్నగర్ మండలం, కగజ్నగర్ విలేజ్ పరిధిలోని వేంపల్లి టింబర్ డిపోలో 24.12.2025 న ఉదయం 11.00 గంటలకు కలప అమ్మకం కార్యక్రమం నిర్వహించబడనున్నట్లు అటవీ శాఖ తెలిపింది. ఈ కలప అమ్మకాన్ని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ తిబ్రేవాల్, ఐ ఎఫ్ ఎస్ నిర్వహించనున్నారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం ఈ అమ్మకం పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన కలప వ్యాపారులు, వినియోగదారులు ఈ అమ్మకంలో పాల్గొనవచ్చని, పాల్గొనే వారు ముందుగా నిర్ణయించిన షరతులు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అటవీ శాఖ సూచించింది. కలప రకాలు, పరిమాణం, వేలం విధానం, రిజిస్ట్రేషన్ వివరాల కోసం ఆసక్తి గల వారు వేంపల్లి టింబర్ డిపో కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. అటవీ సంపదను సుస్థిరంగా వినియోగించడమే లక్ష్యంగా ఈ కలప అమ్మకాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ సహకరించాలని జిల్లా అటవీ శాఖ అధికారి కోరారు.

## వైష్ణవి దేవికి శుక్రవారం భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 19 :** మండలం లోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మార్గశిర మాసం అమావాస్య శుక్రవారం సందర్భంగా అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి, నాగ భైరవ స్వామి కి ఆలయ అర్చకరాలు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకం చేసి రంగు రంగు పూలతో అమ్మవారిని అలంకరించారు. చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఉభయ దారులుగా చౌడేపల్లికి చెందిన హేమలతగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## చిన్న వయసులో కమ్మెట గ్రామానికి డిప్యూటీ సర్పంచి అయిన విష్ణు గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి ( ముదేలి సుధాకర్ గౌడ్ ) చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచి ఎలక్షన్లలో కమ్మెట గ్రామంలో 10 వార్డ్ మెంబర్లు ఉండగా 10వ వార్డు నంబర్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన విష్ణు గౌడ్ గత రెండు మూడు సంవత్సరాలలో 10వ అవార్డులో ఉన్న ప్రజలతో అన్ని సమయాలలో అండగా నిలిచారు వారికి ఏదైనా ఆపద వస్తే తన వంతు సాయం చేశాడు విష్ణు గౌడ్ యొక్క సేవా కార్యక్రమాన్ని చూసి ప్రజలు ఆయనకు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించారు గెలిపించిన తర్వాత ఉప సర్పంచ్ పదవి ని తమతో పాటు గెలిచిన వార్డు మెంబర్లు విష్ణు గౌడ్ కు మద్దతుగా నిలిచినారు కమ్మెట గ్రామంలో ఇప్పటివరకు గ్రామా రెండవ ప్రథమ పౌరుడిగా అతి చిన్న వయసులో విష్ణు గౌడ్ కావడం చెప్పుకోదగ్గ విషయం గ్రామానికి రెండవ ప్రథమ పౌరుడిగా ఎన్నుకున్నందుకు గ్రామ సర్పంచికి వార్డు మెంబర్లకు గ్రామ ప్రజలకు యువకులకు అందరికీ రుణపడి ఉంటానని ఈ అవకాశం ఇచ్చిన ప్రజలకు సేవకుడిలా ఎలాంటి స్వార్థము లేకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని విష్ణు గౌడ్ తెలిపారు

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు ఇక్షూ దీపారాధన



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 19 :** పట్టణంలోని బజారు వీధిలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు ఆర్యవైశ్య మహిళలందరూ శుక్రవారం సాయంత్రం 6:00కి ఇక్షూ దీపాలు అనగా చెరుకుతో దీపాలు వెలిగించారు. ఈ దీపాలు వెలిగించుటకు కారణం జనాలంతా అల్పా ఆయుష్ తో మరణిస్తున్నారు. కాబట్టి ఇలా జరగకుండా మన గ్రామంలో అందరూ సంపూర్ణ ఆయుష్ తో ఉండాలనే భావంతో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి పట్టణం నుండినే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం

- **ప్రైవేటు కంపెనీ వారితో కలిసి డంపింగ్ యార్డు పరిశీలించిన : ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడ శివారులో గల మున్సిపల్ డంపింగ్ యార్డ్ గత కొన్ని సంవత్సరాలుగా చెత్త పేరుకొని పోయి, దాని ద్వారా చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆ సమస్యకు పరిష్కారం చూపేందుకు డంపింగ్ యార్డ్ లోని చెత్తను రీసైకిల్ చేసి చెత్తను అక్కడి నుంచి తొలగించేందుకు ప్రైవేట్ కంపెనీ వారితో చర్చించి, వారితో కలసి గురువారం డంపింగ్ యార్డును పరిశీలించారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, అతి త్వరలో ఇక్కడ నుంచి చెత్తను తొలగించి, పట్టణ ప్రజలకు, చుట్టూ పక్కన గ్రామాల ప్రజలకు డంపింగ్ యార్డు సమస్యని పూర్తిగా పరిష్కరిస్తామని అందుకు అవసరమైన విధి విధానాలపై మున్సిపల్ అధికారులకు తగు సూచనలు చేశారు. వారి వెంట సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ పోచమ్మవాడలో మేస్త్రి పేరుతో మోసం




- **రూ.10 వేల నగదు తీసుకుని పరారైన గుర్తుతెలియని వ్యక్తి**

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** కథలాపూర్ మండలం లోని సిరికొండ పోచమ్మవాడలో మధ్యాహ్నం 2:14 గంటల సమయంలో మేస్త్రి పనివాడినని చెప్పుకుంటూ వచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి మహిళను మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.

### మేస్త్రి పంపిండు-పదివేలివ్వు

తాము మేస్త్రి పనివాళ్లమని చెప్పిన అతను, ఇటుకల కోసం మేస్త్రికి అత్యవసరంగా డబ్బులు కావాలని నమ్మబలికాడు. ఆ సమయంలో బాధిత మహిళ మ్యాదరి వనిత మేస్త్రికి ఫోన్ చేయగా కాల్ లిఫ్ట్ కాకపోవడంతో, అదే వ్యక్తి మరో ఫోన్ ద్వారా మేస్త్రిలా నటిస్తూ మాట్లాడించాడు. అతని మాటలు నమ్మిన వనిత రూ.10,000 నగదును అతనికి అందజేశారు. అతను వెళ్లిపోయిన అనంతరం మేస్త్రికి మళ్లీ ఫోన్ చేయగా, తాను ఎవరినీ పంపలేదని చెప్పడంతో మోసం జరిగినట్లు బాధితురాలు గుర్తించారు. మోసం చేసిన వ్యక్తి వచ్చిన బండికి నంబర్ ప్లేట్ కూడా లేకపోవడం గమనార్హం.

### ప్రజలకు విజ్ఞప్తి

ఈ తరహా మోసాలు ఇటీవలి కాలంలో పెరుగుతున్న నేపథ్యంలో, ఎవరైనా మేస్త్రి/పనివాడు అని చెప్పి డబ్బులు అడిగితే ముందుగా ఖచ్చితంగా నిర్ధారించుకోవాలి. ఫోన్‌లో మాట్లాడిన వ్యక్తి మాటలకే నమ్మి నగదు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలి. ఈ వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే వెంటనే కింది నంబర్లకు సమాచారం ఇవ్వగలరు 99599 30312, 73823 21520, 95735 46650

# వైసీపీ నెక్స్ట్ వ్యూహ రచనేంటి..!

**సూపర్ సిక్స్ హామీల మీద ఆందోళన చేసినా పెద్దగా క్లిక్ కాదా**

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19:** అన్నమయ్య జిల్లా :- వైసీపీ నేతలంతా ప్రస్తుతం ఒక పని అయిపోయిందని రిలాక్స్ గా ఉన్నారు. ఆ పనేంటంటే కోటి సంతకాల సేకరణ. ఈ కార్యక్రమం ఒక విధంగా వైసీపీని కొంత మేరకు కదిలించింది. అక్టోబర్ 1 నుంచి మొదలుపెట్టిన ఈ కార్యక్రమం డిసెంబర్ 18న గవర్నర్ ను కలసి అధినేత జగన్ కోటి సంతకాల పత్రాలను సమర్పించడంతో ముగిసింది. ఈ కార్యక్రమాన్ని వైసీపీ ఒక గ్రాండ్ సక్సెస్ గా జరుపుకుంది. ఓ పండుగ వాతావరణంలా ముగిసింది. ప్రజలు ఈ కీలకమైన అంశం మీద పూర్తి పాజిటివ్ గా స్పందించారని వైసీపీ అగ్ర నేతలు పేర్కొంటున్నారు. జగన్ అయితే ఏపీలో కూటమి ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని కూడా స్పష్టం చేశారు.



### కనెక్ట్ అయిన ఇష్యూ :

విద్య వైద్యమన్నవి సాధారణంగా ప్రజలకు కనెక్ట్ అయ్యే అంశాలే. ఇక ఏ రాజకీయ పార్టీ ఏ రకమైన కార్యక్రమాలు చేసినా నూటికి నూరు శాతం జన సహకారముండదు. అయితే అటెన్షన్ పెట్టే హాట్ ఇష్యూ అయితే మాత్రం జనంలో చర్చ సాగుతోంది. ఆ విధంగా ప్రభుత్వ రంగంలోకి వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి కూటమి చూస్తోందన్న వైసీపీ ఆరోపణలు కానీ విమర్శలు కానీ జనంలోకి ఎంతో కొంత వెళ్ళాయి. దాంతో ఈ విషయంలో వైసీపీలో సంతృప్తయితే ఉంది.

### తరువాత ఏముంది :

వైసీపీ విపక్షంలో ఉంది. అందువల్ల ఆ పార్టీ నిరంతరం ప్రజలలో ఉండాలి. ఆందోళనలు చేపట్టాలి. ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాడాలి. అయితే అందులోనే కీలకం ఉంది. అన్ని అంశాలు జనాలను కదిలించలేవు. రాజకీయంగా తేలిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే సగటు జనం సమస్యలను పట్టుకోవాలి. అవి కూడా కోటి సంతకాల సేకరణ మాదిరిగా దీర్ఘకాలం జనంలో నలిగేలా ఉండాలి. అంటే వాటికి అంతటి పొటెన్షియాలిటీ ఉండాలన్న మాట. మరి ఆ రకంగా చూస్తే సాగలేక సాగుతున్న కూటమి పాలనలో ఏ ఏ అంశాల మీద జనంలో వ్యతిరేకత ఉందో అధ్యయనం చేయాల్సి ఉంది.

### అర్జంటుగా కావాలి :

వైసీపీ అధినాయకత్వమయితే క్యాడర్ ని రిలాక్స్ గా ఉంచకూడదని ఆలోచిస్తోంది. అలా ఉంచితే కనుక మళ్ళీ కదపడం ఒకింత కష్టమవుతోందని భావిస్తోంది. అయితే సరైన ఇష్యూస్ లేకుండా జనంలోకి వెళ్తే బూమరాంగ్ అవుతుందని ఉంది. అందుకే వైసీపీ ఆచీ తూచీ వ్యవహరిస్తోంది. కూటమి ప్రభుత్వం మీద నిశిత పరిశీలన జరుపుతోంది. అయితే కూటమి ప్రభుత్వం ఏ రకమైన చాన్స్ వైసీపీకి ఇస్తుందన్న దాని మీదనే ఇదంతా ఆధారపడి ఉంది. కూటమి ప్రభుత్వం చాలా జాగ్రత్తగానే ఉంటోంది.

### జనాలకు ఆశలు పోలేదు :

అయితే పాలసీల మీదనే వైసీపీ కొన్ని సందర్భాలలో పోరాడాల్సి ఉంది. సూపర్ సిక్స్ హామీల మీద ఆందోళన చేసినా పెద్దగా క్లిక్ కాదు. వాటి మీద జనాలకు ఇంకా ఆశలు పోలేదు. దాంతో రాజధాని కానీ పోలవరం కానీ మాట్లాడాలంటే ఇబ్బంది అవుతుందని అంటున్నారు. భూములను పందేరం చేస్తున్నారని అన్నా కూడా అది సైతం రివర్స్ అవుతుంది. ఎందుకంటే అభివృద్ధి కోసమే భూములు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. ప్రజలు కూడా దానికి ఓకే అనే సీన్ ఉంటుంది. మొత్తానికి చూస్తే వైసీపీలో ఎంతో కొంత ఉత్సాహం కనిపిస్తున్నప్పటికీ సరైన ఇష్యూస్ తో జనంలోకి రాకపోతే ఇబ్బంది అవుతుందన్న విశ్లేషణలు ఉన్నాయి.

# రెండవసారి సర్పంచిగా లొంక శ్రీనివాస్ గౌడ్

- **రెండవసారి సర్పంచిగా ఘనవిజయం సాధించిన లొంక శ్రీనివాస్ గౌడ్**

**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలో ఈనెల 14వ తేదీన జరిగిన సర్పంచి ఎలక్షన్లలో గొల్లపల్లి గ్రామము నుండి ముగ్గురు అభ్యర్థులు బరిలో దిగినారు త్రిముఖ పోటీ ఉన్నను ఇంతకుముందు సర్పంచిగా సేవలందించిన లొంక శ్రీనివాస్ గౌడ్ కు ప్రజలు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నారు గొల్లపల్లి గ్రామంలో శ్రీనివాస్ గౌడ్ మంచి పనులు చేసినాడు గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఇతర పనులు ఏ ఉన్న తన దృష్టికి వచ్చిన మరుక్షణంలోనే పనులు చేయించేవాడు వీధి దీపాలు ఇతర పనులు మంచినీటి సరఫరా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్తగా తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమయంలోనైనా ప్రజలకు ఆపద వస్తే నేనున్నానని ముందుకు వచ్చే వ్యక్తి శ్రీనివాస్ గౌడ్ ప్రజలలో మంచి వ్యక్తిగా అందరితోనూ కలిసి మెలిసి తన సొంతింటి మనిషిలా ఉండే మనిషి శ్రీనివాస్ గౌడ్ ఇప్పటి ఎలక్షన్లో ముగ్గురు అభ్యర్థులు ఉన్న శ్రీనివాస్ గౌడ్ కు ప్రజలు సర్పంచ్ నామినేషన్ వేసినప్పటినుండి తమ మనిషి అని ప్రజలు రాత్రి అనక పగలనకా శ్రీనివాస్ గౌడ్ కు అండగా నిలిచి మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నారు ఇప్పటికి వరకు సర్పంచిగా ఉన్నప్పుడు చేసిన పనులు మరియు ఇప్పుడు కాలానికి అనుగుణంగా తమ గొల్లపల్లి గ్రామాన్ని చేవెళ్ల మండలంలో ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు తనకు రెండవసారి మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించిన ప్రజలకు నేను ఎప్పుడు రుణపడి ఉంటాను ప్రజలకు ఆపద వస్తే ఏ సమయంలోనైనా నేను మీ సేవకుడిలా పనిచేసేందుకు నేను సిద్ధంగా ఉంటానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు యువకులకు గ్రామ పెద్దలకు మహిళలకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
20 డిసెంబర్ 2025


# సత్తెక్కపల్లిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



- పంచామృత అభిషేకాలు, భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆటతో భక్తిశ్రద్ధలు

**నేటి సాక్షి - మెట్‌పల్లి ( రాధారపు నర్సయ్య ) :** మెట్‌పల్లి మండలం సత్తెక్కపల్లి గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కన్నెస్వాములు కట్ట భూమేశ్వర్, కట్ట పవన్ స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అర్చకులు వంగల మారుతి చారి వైదిక నిర్వహణలో గణపతి పూజ, సుబ్రహ్మణ్య కలశ పూజ, గంటా పూజలతో పాటు అయ్యప్ప స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి అష్టోత్తర శతనామావళి, 18 మెట్ల పూజ కార్యక్రమం శాస్త్రోక్తంగా చేపట్టారు. ప్రత్యేకంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో మార్మోగాయి. అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న భక్తులు భజన సంకీర్తనలతో స్వామివారిని ఆలపిస్తూ కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆటను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 18 మెట్ల వద్ద ప్రత్యేక పూజలు చేసి కర్పూరం వెలిగించగా, గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎలిగేటి రమేష్, అంకతి భరత్ కుమార్, బసెట్టి హరిష్, చింత లవకుమార్, శ్రీరామెజి ప్రవీణ్, బెజ్జరపు రాధాకృష్ణ, అరె రమేష్, పుప్పాల రాజేష్, సోమ నరేందర్, తాటికొండ రామకృష్ణ, ఎలగందుల ఉదయ్, కోరుట్ల రాజు, సజ్జలపు శ్యాంసుందర్, బోబ్బిలి రాజశేఖర్, తాటికొండ రణధీర్, జిందం విష్ణు, కోటగిరి తిరుమలాచారి, తాటికొండ జయకృష్ణ, ఎలగందుల అఖిల్, జఢల మహేష్, ముక్క భరత్, జిల్లా సాయి, చెపురి రాము, పడిగెల నరేందర్, పత్తిపాక దామోదర్తో పాటు అయ్యప్ప స్వామి దీక్షాపరులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ సేవలతో అంగన్వాడీలు మరింత బలోపేతం




- సీఎం చంద్రబాబు కానుకగా కార్యకర్తలకు 5%+% మొబైల్స్
- నియోజకవర్గంలో 489 మందికి 5 జీ మొబైల్స్
- అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే ఏలూరి
- సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (పర్చూరు) :** అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అంగన్వాడీ కార్యకర్తలకు 5+ స్మార్ట్ ఫోన్లు అందించే కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలకు, ప్రాజెక్టు ఆఫీసర్లకు 5+ మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతతో అంగన్వాడీ సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజలకు చేరే అవకాశం ఉందని ఎమ్మెల్యే చెప్పారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార వివరాలు, హాజరు నమోదు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను మొబైల్ యాప్‌ల ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు.

### గ్రామస్థాయిలో కీలక పాత్ర

అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రభుత్వం అమలు చేస్తున్న పోషకాహార పథకాలు, కిట్ల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారం ఎక్కడా దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.

### అంగన్వాడీలే గ్రామాభివృద్ధికి పునాది

అంగన్వాడీ కార్యకర్తల కృషి వల్లే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల వరకు చేరాలంటే అంగన్వాడీల పాత్ర అత్యంత కీలకమని, అందుకే వారికి ఆధునిక సదు-పాయాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

### డిజిటల్ అంగన్వాడీల దిశగా అడుగు

5+ మొబైల్స్ ద్వారా రియల్‌టైమ్ డేటా నమోదు, ఆన్‌లైన్ నివేదికలు, వీడియో ఆధారిత శిక్షణలు పొందే వీలుంటుందని ఎమ్మెల్యే వివరించారు. దీని వల్ల అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడటంతో పాటు తల్లులు, పిల్లలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు.

### బలోపేతమే లక్ష్యం ఆధునిక సదుపాయాలు

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వ్యవస్థను ఆధునీకరించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను పిల్లల అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సులోచన, సుభద్ర అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను పరిష్కరించాలి

గ్రామ మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి ఆయన వింతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా అధికారుల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి కానీ పై అధికారుల దృష్టికి కానీ తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో రోడ్ల డ్రైనుకు సంబంధించి అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. మిగిలిన పనులను గుర్తించి, ఇప్పటికి సంబంధించిన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి




- ఎన్నికల హామీలను 18 నెలల్లోనే అమలు చేశాము
- రాజకీయాలకు అతీతంగా విద్యారంగంలో సంస్కరణలు
- అద్దంకి నియోజకవర్గంలో విద్యార్థులకు ఉచితంగా 5,542 సైకిళ్ల పంపిణీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (అద్దంకి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలంలోని వైదన గ్రామంలో మంత్రి గొట్టిపాటి, సహచర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా రూ.73 లక్షలతో ఆధునీకరించిన సాంఘిక, సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంత్రులిద్దరూ ప్రారంభించి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తరువాత వైదన గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ సైడ్ కాలువలను ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడనూ ప్రారంభించారు. అదే గ్రామంలో దాతల సహకారంతో రూ.50 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. వైదన జిల్లా పరిషత్ పాఠశాలలో 199 మంది విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు గొట్టిపాటి, డోలా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చామని తెలిపారు. దూరం ఎక్కువగా ఉండే కారణంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని.., అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5,542 మంది ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు దాతలు %ూ==, ొూంంఱర్% సేవా సంస్థ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందించామని ఆయన తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా, రాజకీయ నాయకుల పేర్లు, పార్టీ గుర్తులు లేకుండా విద్యార్థులందరికీ యూనిఫార్మ్స్, బ్యాగులు, పుస్తకాలతో పాటు షూలు కూడా పంపిణీ చేశామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా, ప్రతి పాఠశాలలోనూ మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. టీచర్ల కొరత తీర్చేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మెగా డిఎస్సీ ద్వారా ఒకేసారి 16,300 ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వంలో భర్తీ చేశామని వెల్లడించారు. పిల్లలు అందరూ కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని మంత్రి గొట్టిపాటి ఆకాంక్షించారు. అదే విధంగా వార్డెన్లు అందరూ విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. వైదనలో అంగన్ వాడీ సభ్యులకు మంత్రులు గొట్టిపాటి, డోలా 5జీ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ., సాంఘీక, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ హాస్టల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పెన్షన్లు, ఉచిత బస్, రైతుకు ఆర్థిక సహాయం, పిల్లల చదువులకు చేయూత వంటివి ఎన్నో చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ రహదారులు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది రూపాయిల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను దమ్ము ట్రాక్టర్లతో తొక్కించేస్తున్నారని, దీనితో సంవత్సరానికే రోడ్లు ధ్వంసం అవుతున్నాయని మంత్రి గొట్టిపాటి అసహనం వ్యక్తం చేశారు. వాటికి రబ్బరు తొడుగులు వేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధితో పాటు, ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం గురించి కూడా ప్రజలు ఆలోచించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు భక్తి శ్రద్ధలతో రాహుకాల అభిషేకం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 19 :** ప్రముఖ పుణ్యక్షేత్రం, అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక అభిషేకము అలంకరణ నిర్వహించారు. అనంతరం రాహుకాల సమయం లో భక్తుల సమక్షంలో అమ్మవారిని అభిషేకించారు. రాహుకాల అమ్మవారిని అభిషేకించడం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందన్న భక్తుల విశ్వాసం దీంతో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు.దేవస్థానం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# నూతన సర్పంచ్ లకు ఆత్మీయ అభినందన సభ



**నేటి సాక్షి, చేర్యాల :** చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన చేర్యాల,కొమురవెల్లి,మద్దూరు,దూల్మిట్ట మండలాలలోని గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో ముఖ్య అతిగా హాజరైన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డుమెంబర్లను అభినదనలు తెలుపుతూ రాష్టంలో జనగామ నియోజకవర్గంలోని 131 గ్రామాలకు గాను 73 గ్రామాలను కైవసం చేసుకున్నామని అన్నారు.దాదాపుగా అన్ని గ్రామాలలో అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజలు మనవైపే వున్నారని ఇదే స్పూర్తితో వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రజల ప్రతి సమస్య పరిష్కారం



# చేస్తా- ఎమ్మెల్యే కొండయ్య

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (చీరాల) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసి చెక్ పెట్టే విధంగా పనిచేస్తానని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి కొండయ్య అన్నారు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య , యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కొండయ్య ప్రజల వద్ద నుండి స్వయంగా సమస్యల వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 236 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం, ఇంటి స్థలాల కోసం 86, 140 పింఛన్లు , 10 పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని తెలిపారు. వచ్చినా ప్రతి అర్జీ పలు అధికారులతో మాట్లాడి ప్రతి అర్జీని స్వీకరించి పలు శాఖ అధికారులకు పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ కౌతువరపు జనార్ధన్ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కారంపూడి పద్మిని, నాగలక్ష్మి ఉసిరిపాటి సురేష్ కూటమి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# చిలుకూరులో రోడ్డు ప్రమాదం



**నేటి సాక్షి ..చిలుకూరు మండలం :** ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టిన బైక్ .. బేతవోలు నుండి కోదాడకి వెళుతుండగా కవిత కాలేజీ దగ్గర డాక్టర్ ఢీకొనడంతో బేతవోలు గ్రామానికి చెందిన. జిల్లా ప్రసాద్ అనే వ్యక్తి గాయపడి స్పృహ. కోల్పోయారు . స్థానికులు 108కు సమాచారం అందించి వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## ఇందిరమ్మ విగ్రహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



నేటిసాక్షి, మిర్యాలగూడ : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ఆరో వార్డులో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ నూతన విగ్రహాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, మాజీ, ఇందిరమ్మ కాలనీ ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు ఆకారపు శ్రీదేవి, ఇందిరమ్మ కాలనీకాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లికి కొత్త రైళ్లు



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్పల్లి రైల్వే స్టేషన్ కు మూడు కొత్త రైళ్లు మంజూరయ్యాయని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికుల దృష్ట్యా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో కేంద్ర రైల్వే మంత్రిని కోరగా వెంటనే స్పందించి ( హైదరాబాద్–విజయపుర), (రాయచూర్ – పర్భని), (పర్భని–రాయచూర్) మూడు రైళ్ళను ఆపే విధంగా చర్యలు తీసుకున్నారు. రైతుల సౌకర్యం కొరకు రైలు క్రాసింగ్ దాటడానికి ఇబ్బందులు పడుతున్నందుకుగాను కొండకల్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఫతేపూర్ లో 20 ఫీట్ల వెడల్పుతో అండర్ బ్రిడ్జి, గొల్లగూడ లో ఓవర్ బ్రిడ్జి, ముబారక్ పూర్ లో అండర్ బ్రిడ్జిలు మంజూరు అయ్యాయని నాయకులు, ప్రయాణికులు, మండల, మున్సిపల్ ప్రజలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బసగళ్ల రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, అనిశెట్టి సురేష్, పాండురంగం, దండు రామ్మోహన్, విటోబా, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, పండిత్ రావు గౌడ్ మోకిలో మాజీ ఎంపీటీసీ యాదయ్య వెంకట్ రెడ్డి వెంకటేష్ ఉన్నారు.

## ఓన్ సెక్యూర్ రెవిన్యూ పై ఒకరోజు శిక్షణ

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 19 :** మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ఉన్నతాధికారులుప్రిన్సిపల్ డి.పి.ఆర్.సి మరియు ముఖ్యకార్యనిర్వాహణాధికారి, చిత్తూరు జిల్లా ప్రజాపరిషత్ వారు మండల స్థాయిలో ఆర్.జి.ఎస్.ఎ.ఎ.ఎ.పి 2025బి26 సి.బి అండ్ టి గ్రామ పంచాయతీలలో ఓన్ సెక్యూర్ రెవిన్యూ మరింత అభివృద్ధి నిమిత్తం సాంకేతిక పురోగతి పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణా తరగతులు ఉంటాయని, మండలంలోని 15 సచివాలయాలలోని సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావలెనని,అట్లు గైరహాజరైన వారిపై తగు చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు రిపోర్టు చేయబడునని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షబ్బీర్ అహమ్మద్ తెలియజేశారు.

## ముందస్తు క్రిస్టమస్ వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో సిఎస్ఐ చర్చిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ డే వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి,క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య ,జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా నరేష్, RDO మధు–సూదన్,ఎమ్మార్వో రామ్మోహన్,మాజీ కౌన్సిలర్ కూతురు రాజేష్,జగిత్యాల జిల్లా, నియోజకవర్గ క్రైస్తవ పెద్దలు జీవరత్నం సిల్వన్ విఘ్నేష్ అజయ్ కాలేబు సంతోష్ ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై టీడీపీ తప్పుడు ప్రచారం

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై టీడీపీ తప్పుడు ప్రచారం - ఎంపీ గురుమూర్తి
- పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తున్నాయి..



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19:** అన్నమయ్య జిల్లా :- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై తెలుగుదేశం పార్టీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆరోపించారు. ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేసి అదే నిజమని ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అయితే రాష్ట్ర ప్రజలు చాలా విజ్ఞులని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అంతటా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత మొదలైందని గురుమూర్తి అన్నారు. దీనికి నిదర్శనంగా కోటి మందికి పైగా ప్రజలు తమ స్వహస్తాలతో సంతకాలు చేసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలిచారని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య రంగంలో చారిత్రాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని ఎంపీ గురుమూర్తి గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ హాస్పిటల్స్ వలన దోపిడీకి గురి కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందేలా హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను విస్తృతంగా అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులకు డాక్టర్ కావాలన్న కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, దీనివల్ల రాష్ట్ర విద్యార్థులు మన రాష్ట్రంలోనే చదువుకునే అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది నీట్ క్వాలిఫై అవుతున్నా, అందుబాటులో ఉన్న మెడికల్ సీట్లు కేవలం 60 వేల లోపే ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలపై ఆధారపడాల్సి వస్తోందని, లేకపోతే విదేశాలకు వెళ్లి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. దీని వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తున్నాయని తెలిపారు. బెలారస్, ఉక్రెయిన్ వంటి దేశాలకు వెళ్లిన విద్యార్థులు రష్యా %–% ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఎదుర్కొన్న బాధలు దేశం మొత్తం చూసిందని, ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండాలంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య పెరగాల్సిందేనని ఎంపీ స్పష్టం చేశారు. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో, అత్యాధునిక సదుపాయాలతో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, లండన్ హెల్త్ కేర్ సిస్టమ్‌ను మోడల్‌గా తీసుకుని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నుంచి గ్రామస్థాయి వరకు వైద్య సేవలు చేరేలా వ్యవస్థను మార్చారని వివరించారు. ఈ సంస్కరణలలో భాగంగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం కొన్నిటికే లభించినా, మిగిలిన కాలేజీలకు నాబార్డ్, సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ ద్వారా ఆర్థిక సహాయం తీసుకొని వేగంగా నిర్మాణాలు పూర్తి చేయాలని అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఇప్పటికే మూడు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తై, కొన్ని మెడికల్ సీట్లు కూడా అలాట్ అయినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆ సీట్లు వద్దని కేంద్రానికి రికమెండ్ చేయడం, ఎక్కడికక్కడ మెడికల్ కాలేజీల నిర్మాణాలను ఆపివేయాలని జీవోలు, సర్క్యులర్లు జారీ చేయడం జరిగిందని ఆరోపించారు. ఢిల్లీలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు మద్దతు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని ఎంపీ మద్దిల గురుమూర్తి స్పష్టం చేశారు. స్టాండింగ్ కమిటీ రిపోర్టులను పూర్తిగా చదివితే నిజాలు బయటపడతాయని అన్నారు. తాను గత టర్మ్‌లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సభ్యుడిగా ఉన్నానని, కమిటీలో సభ్యుడిగా ఉండటం అంటే ప్రైవేటీకరణకు మద్దతు ఇచ్చినట్టు కాదని స్పష్టం చేశారు. స్టాండింగ్ కమిటీలు సలహాలు మాత్రమే ఇస్తాయని, అందులో ప్రతి సభ్యుడికి స్వతంత్రంగా అభిప్రాయం చెప్పే హక్కు ఉంటుందని తెలిపారు. ప్రైవేటీకరణ వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, పేదలకు వైద్యం దూరమవుతుందని తాను అప్పుడూ, ఇప్పుడూ స్పష్టంగా వ్యతిరేకిస్తున్నానని ఎంపీ మద్దిల గురుమూర్తి మరోసారి స్పష్టం చేశారు..

# ప్రైవేటీకరణ జరిగితే యూజర్ చార్జీల రూపంలో పెనుభారం

- గత ప్రభుత్వంలో ఉచితంగా అందిన వైద్య సేవలన్నీ రాబోయే రోజుల్లో డబ్బులు చెల్లించి పొందాల్సిన పరిస్థితి..
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే యూజర్ చార్జీల రూపంలో ప్రజలపై పెనుభారం.. విడదల రజని

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19 :** అన్నమయ్య జిల్లా :- చంద్రబాబు మార్క్ దోపిడీకి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణే నిదర్శనమని, కమీషన్ల కక్కుర్తితో చంద్రబాబు ప్రజారోగ్యాన్ని, వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల కలను పణంగా పెడుతున్నాడని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ మహిళా నేత విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే యూజర్ చార్జీల రూపంలో ప్రజలపై పెనుభారం మోపడం ఖాయమని వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఉచితంగా అందిన వైద్య సేవలన్నీ రాబోయే రోజుల్లో డబ్బులు చెల్లించి పొందాల్సిన పరిస్థితి వస్తుందని విడుదల రజిని వివరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని, ఈ ఉద్యమంతో కూటమి నాయకుల్లో వణుకు మొదలైందని కాబట్టే దాన్ని తక్కువ చేసి చూపించేలా కూటమి నాయకులతో సంతకాలు చేసిన ప్రజలను సైకోలని తిట్టిస్తూ చంద్రబాబు రోజురోజుకీ దిగజారిపోతున్నారని విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వస్తే ప్రైవేటీకరణపై విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టడం ఖాయమన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి వచ్చిన స్పందన చూసి కూటమి నాయకుల గుండెల్లో వణుకు పుడుతోందని అందుకే చంద్రబాబు అండ్ కో ప్రజా స్పందనను తక్కువ చేసి చూపించేందుకు ఆపసోపాలు పడుతున్నారని విడదల రజిని విమర్శించారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సైతం మెడికల్ కాలేజీల ఆవశ్యకతను నొక్కి వక్కాణిస్తూ చెప్పినా ఈ ప్రభుత్వం తీరులో మార్పు కనిపించడం లేదు. ప్రజా పాలన పట్ల బాధ్యత మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు చెంప చెళ్ళుమనిపించేలా, కూటమి ప్రభుత్వాన్ని బండకేసి బాదినట్టు ప్రజలు సంతకాలు చేశారన్నారు. సంతకాల రూపంలో తమ ఆవేదనను వ్యక్తం చేసిన ప్రజాభిప్రాయాన్ని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పీపీపీ ముసుగులో జరుగుతున్న ప్రజా దోపిడీని ఆయనకు వివరించామని గవర్నర్ కూడా ప్రజల ఆవేదనను అర్థం చేసుకున్నారని పీపీపీ మోడల్లో చంద్రబాబు తీసుకున్న




మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం కోట్లాది మంది ప్రజల ఆరోగ్యానినికి గొడ్డలిపెట్టు లాంటిదని ఇప్పటికైనా సీఎం చంద్రబాబు ప్రజాభిప్రాయాన్ని గ్రహించి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే దీనిపై న్యాయస్థానాల్లో వైఎస్ఆర్‌సీపీ పోరాడుతుందని హెచ్చరిస్తున్నామని విద్య, వైద్యం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని దాన్ని చంద్రబాబు ప్రభుత్వం కాలరాస్తోందని మాకొద్దు బాబోయే అని కోటి మందికిపైగా సంతకాలు చేసి చెప్పినా, ఇప్పటికీ పీపీపీ గొప్ప అన్నట్టు చంద్రబాబు ప్రచారం చేసుకోవడం నిరంకుశత్వానికి నిదర్శనమని విడదల రజని విమర్శించారు..

# వినియోగంలో లేని అకౌంట్లను వినియోగించుకునేలా చర్యలు

- వినియోగంలో లేని శాఖల అకౌంట్లను జిల్లా పరిపాలనకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి.. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19 :** అన్నమయ్య జిల్లా :- జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి 10 సంవత్సరాల పైబడి క్లెయిమ్ చెయ్యని బ్యాంకు అకౌంట్ లోని నగదును జిల్లా పరిపాలనకు వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్ అకౌంట్లోకి బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని వివిధ శాఖల జిల్లా అధికారులను మరియు వివిధ బ్యాంకుల ప్రతినిధులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన రాయచోటి లోని కలెక్టరేట్ కార్యాలయంలోగల వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు మందిరంలో అన్నమయ్య జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి 10 సంవత్సరాల పైబడి క్లైమ్ చేయని బ్యాంక్ అకౌంట్ల పై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ గురువారం జరిగిన ఐదవ కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్న విధంగా మరియు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి 10 సంవత్సరాల పైబడి ఉపయోగంలో లేని బ్యాంక్ అకౌంట్లోనే నగదును వెంటనే జిల్లా కలెక్టర్ పరిపాలనకు సంబంధించిన అకౌంట్ లోకి బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని మొదటగా జిల్లాకు సంబంధించి 100 అకౌంటులను గుర్తించి బదిలీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను మరియు బ్యాంకర్లను ఆదేశించడం జరిగిందని అనంతరం మిగిలిన అకౌంట్లకు సంబంధించి బదిలీ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్టు ఆయన తెలిపారు. సదరు అకౌంట్లను వినియోగించుకోకపోతే ఆర్బిఐ నగదును డిపాజిటర్ల అవగాహన మరియు విద్యకు వినియోగించుకుంటారని కాబట్టి జిల్లా పరిపాలనకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలు బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

# పోక్సో చట్టం, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

- విద్యార్థినుల భద్రతే లక్ష్యం..
- ఆపదలో ఆదుకునే 'శక్తి యాప్', 'డయల్ 112'పై ప్రత్యేక అవగాహన.

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 19 :** అన్నమయ్య జిల్లా :- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళలు మరియు విద్యార్థినుల రక్షణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, 'శక్తి' బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాయి. నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వేధింపులను అరికట్టడమే లక్ష్యంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు అవగాహన కల్పించారు.

**పోక్సో చట్టం :** బాలలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించి, భయం వీడి ఫిర్యాదు చేసేలా చైతన్య పరిచారు.

**గుడ్ టచ్ - బ్యాడ్ టచ్:** చిన్న వయసు నుండే చిన్నారులు తమ రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండేలా 'స్పర్శ'లోని



తేడాలను వివరించారు.

**బాల్య వివాహాల నిరోధం:** బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అటువంటి ప్రయత్నాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**లైంగిక వేధింపుల నివారణ :** ఆకతాయిల వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా చట్టం అండ తీసుకోవాలని భరోసా ఇచ్చారు.

**అత్యవసర సహాయం కోసం :** ఆపదలో ఉన్న మహిళలు మరియు విద్యార్థినులు తక్షణ సహాయం పొందడానికి 'డయల్ 112' నంబర్‌ను మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'శక్తి యాప్' ను ఎలా ఉపయోగించాలో ఈ సందర్భంగా ప్రాక్టికల్ గైడెన్స్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని పోలీసులు కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, విద్యార్థులకు రక్షణ కల్పించడంలో అన్నమయ్య జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని అధికారులు స్పష్టం చేశారు..